రంజాన్ వేళలు

	ఇఫ్తార్	సెహరి
	గురువారం	శుక్రవారం
కర్నూలు	6:31	5:03
నంద్యాల	6:28	5:03





SRI NARA CHANDRABABU NAIDU



కరువు నివారణే లక్ష్యం

'కర్నూలు జిల్లాకు భారీగా పరిశ్రమలు రాబోతున్నాయి. ఓర్వకల్లు విమానాశ్రయం, జాతీయ రహదారులు ఉండడం కలిసొచ్చిన అవకాశం. మరిన్ని జాతీయ రహదారులు ఏర్పాటు చేయబోతున్నాం. నంద్యాల జిల్లాకు నీటి సమస్య లేదు. కర్నూలు జిల్లా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొంటోంది. కరువు నివారణకు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నాం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మెరుగు ప్రాధాన్యత ఇవ్వాలి. సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి కరువు నివారణపై దృష్టి సారిస్తాం'

- కర్నూలు జిల్లాపై సీఎం చంద్రబాబు

- ఆర్డీఎస్, వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులు పునఃప్రారంభించాలి
- కర్నూలు స్మార్ట్‌సిటీ కోసం రూ.400 కోట్లు
- కరువు మండలాల్లో శాశ్వత రెసిడెన్షియల్ స్కూళ్లు
- సీఎం చంద్రబాబుకు వివరించిన కలెక్టర్ పి. రంజిత్‌బాషా
- తలసరి ఆదాయం, సేవల్లో వెనకబాటు
- హంద్రీనీవా గేమ్ చేంజర్
- సీఎం చంద్రబాబు వెల్లడి

కర్నూలు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సు చివరి రోజు బుధవారం జిల్లా ప్రగతి, చేపట్టాల్సిన పనులు, ఆయా శాఖల పురోగతి వంటి అంశాలను కలెక్టర్ రంజిత్ బాషా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. రాయలసీమ జోన్-5లో తలసరి ఆదాయం వృద్ధిరేటులో కర్నూలు జిల్లా 0.5 శాతం తక్కువతో ఐదో స్థానంలో ఉందని, సేవా రంగాల్లో కూడా రాష్ట్రంలో 21 స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తున్నామని, భారీ సంఖ్యలో పరిశ్రమలు రాబోతున్నాయని వెల్లడించారు. హంద్రీనీవా ప్రాజెక్ట్ రాయలసీమ జిల్లాకు గేమ్ చేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జిల్లా ప్రగతి కోసం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ప్రతిపాదనలు చేశారు.

ప్రగతి.. ప్రతిపాదనలు

కరువు శాశ్వత నివారణ: ఆర్డీఎస్ కుడి కాలువ పనులు రూ.1,988.42 కోట్లతో చేపడితే రూ.11.99 కోట్లు, వేదవతి ప్రాజెక్టు పనులు రూ.1,988.42 కోట్లతో చేపడితే రూ.101.73 కోట్లు ఖర్చు చేశాం. 25 శాతం కంటే తక్కువ ఉండడంతో పనులు ఆపేయడం జరిగింది. హంద్రీనీవా పందికోన జలాశయం, కుడి ఎడమ కాలువ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఈ పనులు తక్షణమే చేపట్టాలి. గుండ్రేవుల జలాశయం నిర్మాణం కోసం రూ.4,350 కోట్లతో డీపీఆర్ ప్రభుత్వానికి సమర్పించాం. అంతర్‌రాష్ట్ర సమస్య ఉండడంతో తెలంగాణ, కర్ణాటకతో చర్చించాల్సిన అవసరం ఉంది.

స్మార్ట్‌సిటీ: కర్నూలు నగరం స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రోజు 24 గంటలు తాగునీటి సరఫరాకు రూ.200 కోట్లు, ట్రాఫిక్ నియంత్రణకు రూ.200 కోట్లు నిధులు ఇవ్వాలి.

పల్లెకు రోడ్లు: జిల్లాలో 85 గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) నిధులు రూ.187 కోట్లతో చేపట్టాం. రూ.36.66 కోట్లు ఖర్చు చేసి 42 పనులు పూర్తి చేశారు. రూ.80.99 కోట్లతో చేపట్టిన 23 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. మరో 20 పనులు మొదలే కాలేదు. రూ.117.65 కోట్లు ఇస్తే 80 గ్రామాలకు రోడ్డు సౌకర్యం కలుగుతుంది.

కరువు ప్రాంతాల్లో రెసిడెన్షియల్ స్కూల్స్: జిల్లా పశ్చిమ ప్రాంతం గ్రామాల్లో తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు వలసలు వెళ్తున్నారు. విద్యార్థుల వలసలను ఆపేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసిన ఫలితం ఇవ్వలేదు. 24 సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేసినా.. తల్లిదండ్రులు పిల్లలను తమవెంటే తీసుకెళ్తున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిత.. చదువు మధ్యలో ఆపకుండా ఉండాలంటే ఎస్సీ-6, ఈఎంఆర్‌సీ-1, ఎస్టీ-1, బీసీ-3 శాశ్వత రెడిసిడెన్షియల్ స్కూళ్లతో పాటు నాలుగు కేజీబీవీ పాఠశాలలు ఏర్పాటు చేయాలి.

ఆదర్శం.. వి-లర్న్ బోధన

జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్చువల్ (వి-లర్న్ డిజిటల్ స్టూడియో) స్టుడియోకు వివిధ పాఠశాలల్లోని వెబ్‌కామ్‌తో అనుసంధానం చేసి వర్చువల్ ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించి ఉపాధ్యాయుల కొరతను అదిగమించామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా వెల్లడించారు. సీఎం చంద్రబాబు విజన్, మానవవనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ సూచనలతో వి-లర్న్ స్టూడియో ఏర్పాటు చేశాం. జిల్లాలో 3 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 500 మంది హిందీ పండిట్లు లేరు. 10వ తరగతి బోధించే వివిధ సబ్జెక్ట్స్ టీచర్లే 825 ఖాళీలు ఉన్నాయి. జిల్లాలో 350 ఉన్నత పాఠశాలలకు ఫైబర్‌నెట్ సౌకర్యం ఉంది. జిల్లా కేంద్రంలో వి-లర్న్ డిజిటల్ స్టుడియో ఏర్పాటు చేసి పాఠశాలలను అనుసంధానం చేశారు. వివిధ సబ్జెక్టుల్లో ప్రావీణ్యం కలిగిన 50 మంది ఉపాధ్యా యులను ఎంపిక చేసి వర్చువల్ ద్వారా పాఠాలు బోధించాం. రెండు నెలలుగా ఈ విధానం అనుసరించడంతో ఉపాధ్యాయుల కొరతను అధిగమించామని, దీని ద్వారా 30 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందని కలెక్టర్ పి. రంజిత్‌బాషా వివరించారు. ఇది రాష్ట్రానికే ఆదర్శమని సీఎం చంద్రబాబు అభినందించారు.

తలసరి ఆదాయంలో ఐదో స్థానం

కర్నూలు జిల్లా తలసరి ఆదాయం రూ.2,24,628. 11.52 శాతం వృద్ధి రేటుతో రాయలసీమ-5లో ఐదో స్థానంలో నిలిచింది. రాష్ట్ర తలసరి ఆదాయం 12.02తో పోలిస్తే 0.5 శాతం తక్కువ నమోదు చేసుకున్నాం. 2024-25 తలసరి ఆదాయం రూ.1,92,651లు కాగా.. 2025-26లో 2,24,628లకు చేరుకొని 16.60 శాతం వృద్ధిరేటు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సేవల రంగాల్లో కూడా రాష్ట్రంలో 21 స్థానంలో జిల్లా ఉంది. వ్యవసాయం, పరిశ్రలు, సేవల రంగాల్లో జిల్లా స్థూల విలువ (జీడీవీఏ)లో 2024-25లో రూ.48,737 కోట్లు సాధిస్తే.. 2025-26లో రూ.56,686 కోట్లు రాబట్టి 16.31 శాతం వృద్ధిరేటు, జిల్లా స్థూల దేశీయ ఉత్పత్తి విలువ (జీడీడీపీ) 2024-25లో రూ.52,820 కోట్లు సాధిస్తే.. 2025-26లో రూ.61,746 కోట్లు రాబట్టి 16.90 శాతం వృద్ధిరేటు సాధించాలని లక్ష్యం పెట్టుకున్నట్లు జిల్లా కలెక్టర్ సదస్సులో వివరించారు. జిల్లా స్థూల విలువ (జీడీవీఏ)లో వ్యవసాయం (అనుబంధ రంగాలతో కలిపి) రంగంలో 2024-25లో రూ.16,330 కోట్లు సాధిస్తే.. 2025-26లో రూ.18,985 కోట్లు రాబట్టి 16.25 శాతం, పారిశ్రామిక రంగంలో 2024-25లో రూ.10,005 కోట్లు సాధిస్తే.. 2025-26లో రూ.11,774 కోట్లు రాబట్టి 17.68 శాతం వృద్ధిరేటు, సేవల రంగంలో 2024-25లో రూ.22,402 కోట్లు సాధిస్తే.. 2025-26లో రూ.25,927 కోట్లు రాబట్టి 15.73 శాతం వృద్ధిరేటు సాధించాలనే లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు.

'జిల్లాను కరువు, వలసలు వెంటాడుతున్నాయి. ఆర్డీఎస్, వేదవతి, గుండ్రేవులు, హంద్రీనీవా ప్రాజెక్టులు పూర్తి చేస్తే కరువు నివారణకు శాశ్వత పరిష్కారం. అవసరమైన నిధులు ఇవ్వాలి. కర్నూలు స్మార్ట్ సిటీగా అభివృద్ధి కోసం రూ.400 కోట్లు కావాలి. 80 గ్రామాలకు ప్రయోజనం చేకూర్చే ఏఐఐబీ పనులు కొసాగించాలి. తల్లిదండ్రులతో వలసలు వెళ్తున్న విద్యార్థుల ఉజ్వల భవిత.. చదువులు మధ్యలో ఆగిపోకుండా ఉండాలంటే శాశ్వత రెసిడెన్షియల్ పాఠశాలలు అదనంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది'

- కలెక్టర్ల సదస్సులో రంజిత్ బాషా

హంద్రీ నీవా విస్తరణ పనులు చేపట్టాం - సీఎం చంద్రబాబు

రాయలసీమ జిల్లాలు కర్నూలు, అనంతపురం, సత్యసాయి, చిత్తూరు జిల్లాలకు హంద్రీనీవా ప్రాజెక్టు గేమ్ చేంజర్ కాబోతుందని కలెక్టర్ల సదస్సులో రాయలసీమ జోన్-5 జిల్లాల సమీక్షా సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టామన్నారు. జిల్లా తలసరి ఆదాయం రాష్ట్ర తలసరి ఆదాయంతో పోలిస్తే 0.5 శాతం తక్కువ ఉంది. దీన్ని అధిగమించడానికి చర్యలు చేపట్టాలి. సేవా రంగంలో కూడా రాష్ట్రంలో 21 స్థానంలో ఉంది.

జిల్లా 2025-26 కార్యాచరణ ప్రణాళిక

- అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో జిల్లా 2025-26 కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా విశ్లేషించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఉత్పాదకతను పెంచేందుకు వెయ్యి హెక్టార్లలో అధిక దిగుబడి ఇచ్చే పత్తి రకాలను పండిస్తాం. తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడి వచ్చేలా పత్తి, పప్పు, వేరుశనగ రకాలకు ప్రాధాన్యత ఇచ్చి 15 శాతం ఉత్పత్తి పెంచుతాం
- డ్రోన్ల ద్వారా 2 వేల హెక్టార్లలో పురుగు మందులు పిచికారి. తద్వారా 30 శాతం కృత్రిమ మందుల వినియోగం తగ్గుతుంది.
- 4 వేల హెక్టార్లు ప్రభుత్వ ఖాళీ భూముల్లో మొక్కలు నాటి ఒక శాతం పచ్చదనం పెంచేలా కృషి
- 3 వేల చేప విత్తనాల పెంపకశాలలను పటిష్టం చేయడం. కోసిగి, ఆదోని, చిప్పగిరి, గూడూరు మండలాల్లో చేపల పెంపకాన్ని 631 ఎకరాల నుంచి వెయ్యి ఎకరాలకు విస్తరించడం
- జిల్లాలో కొత్తగా 44 ఖనిజ ప్రాంతాలను గుర్తించి ఆదాయం పెరిగేలా చర్యలు
- ఏఎం గ్రీన్ ఎనర్జీ సహకారంతో 315 మెగావాట్ల సామర్థ్యంలో విండ్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా 250 మందికి ప్రత్యేక్షంగా, 600 మందికి పరోక్షంగా ఉపాధి. పంప్ష్ హైడ్రో స్టోరేజీ పవర్ ప్రాజెక్ట్ ద్వారా 500 మందికి ప్రత్యేక్షంగా, వెయ్యి మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తాం.
- మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్ ఈజీఎస్) కింద రూ.150 కోట్లతో 250 కిలోమీటర్లు సీసీ రోడ్డు నిర్మాణం.
- దూపాడు-పాణ్యం వయా ఓర్వకల్లు మీదుగా దూపాడు నూతన రైల్వేలైన్ ఏర్పాటుకు చర్యలు.
- సైబర్ స్మార్ట్ కాంపెయిన్, డ్రోన్ పెట్రోలింగ్, శక్తి జాగృతి యాత్ర.. వంటి కార్యక్రమాల ద్వారా శాంతిభద్రతల పటిష్టం.



శ్రీశైలంలో నేటి నుంచి ఉగాది మహోత్సవాలు

- నేడు స్వామి, అమ్మవార్లకు భృంగి వాహన సేవ
- అమ్మవారికి మహాలక్ష్మీ అలంకారం

6లో..

చిన్నబోయిన నన్నారి

'నవోదయ' ఫలితాలు విడుదల

నేడు మండలాధీశుల ఎన్నిక



తుగ్గలి మండల పరిషత్ కార్యాలయం

- తుగ్గలి, వెల్దుర్తి ఎంపీపీల ఎన్నికలకు సన్నాహాలు
- జడ్పీ, కృష్ణగిరి మండలం పరిషత్ కో-ఆప్షన్ సభ్యులకు కూడా..
- ఆరుగురు ఉప సర్పంచ్ స్థానాలకు ఏర్పాట్లు

కర్నూలు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వివిధ కారణాలతో ఖాళీ అయిన మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), ఉప సర్పంచులు, జిల్లా పరిషత్, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక నేడు జరుగుతుంది. ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహిస్తారు. ఎన్నికల జరిగే మండలాల్లో ఎంపీటీసీ సభ్యులకు ఈ నెల 23న నోటీసులు జారీ చేశారు. వెల్దుర్తి మండల పరిషత్ అధ్యక్ష పీఠం జనరల్ మహిళకు రిజర్వు చేశారు. 17 ఎంపీటీసీ స్థానాలు ఉంటే.. 2021 ఆగస్టులో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలను నాటి ప్రతిపక్ష టీడీపీ మూడు స్థానాల్లో విజయం సాధిస్తే.. 14 ఎంపీటీసీ స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. నాడు ఎంపీపీ పీఠం వైసీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి భార్య వెల్దుర్తి-3 ఎంపీటీసీ సభ్యురాలు బొమ్మన సరళ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు, వైసీపీ నాయకుడు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి తల్లి లక్ష్మీదేవి పోటీ పడడంతో రెండున్నరేళ్ల చొప్పున పదవి పంచుకునేలా ఒప్పందం చేసుకున్నారు. మొదట రెండున్నరేళ్లు ఎంపీపీ పదవి చేపట్టిన బొమ్మన సరళ ఒప్పందంలో భాగంగా రాజీనామా చేశారు. నేటి సమావేశంలో ఒప్పందం మేరకు మాజీ జడ్పీటీసీ సభ్యుడు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి తల్లి ఎల్. నగరం ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీదేవి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం ఉంది. అలాగే.. తుగ్గలి మండలంలో 17 ఎంపీటీసీ స్థానాలు ఉంటే.. మొత్తం స్థానాలు వైసీపీ గెలుచుకుంది. ఇక్కడ సైతం వైసీపీ మండల సచివాలయ కన్వీనర్ హనుమంతు భార్య శభాష్ పురం ఎంపీటీసీ సభ్యురాలు రామాంజినమ్మ, అప్పటి ఎమ్మెల్యే కె.శ్రీదేవి సమీప బంధువు వైసీపీ నాయకుడు జగన్నాథ్‌రెడ్డి తన స్వగ్రామమైన పగిడిరాయి ఎంపీటీసీ ఆదెమ్మ పోటీ పడ్డారు. రాజకీయ ఒప్పందంలో భాగంగా మొదట ఎంపీపీ పదవి చేపట్టిన ఆదెమ్మ రాజీనామాతో ఖాళీ ఏర్పడింది. శభాష్ పురం ఎంపీటీసీ సభ్యురాలు రామాంజినమ్మ ఎంపీపీగా ఎన్నికయ్యే అకాశం ఉంది. ఇప్పటికే ఆ పార్టీ ఎంపీటీసీ సభ్యులను కర్నూలు క్యాంప్‌కు తరలించారు. నేడు జరిగే సమావేశానికి నేరుగా హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. అనారోగ్యంతో కర్నూలు జిల్లా పరిషత్ (జడ్పీ) కో-ఆప్షన్ సభ్యుడు వెలుగోడుకు చెందిన సయ్యద్ సులేమాన్, కృష్ణగిరి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు మృతి చెందారు. ఆ ఖాళీలను భర్తీ చేసేందుకు నేడు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. జడ్పీ కో-ఆప్షన్ ఎన్నిక అధికారిగా కలెక్టర్ పి. రంజిత్‌బాషా పర్యవేక్షణలో ఎన్నిక జరుగుతుంది. 50 మంది జడ్పీటీసీలు వైసీపీకి చెందిన వారే కావడంతో ఏకగ్రీవంగా జరుగుతుంది. వీటితో పాటు దేవనకొండ మండలం వెలమకూరు, ఓర్వకల్లు మండలం బ్రహ్మణపల్లి, గుట్టపాడు, పత్తికొండ మండలం జూటూరు, ఆలూరు మండలం మొలగవల్లి, కర్నూలు మండలం సుంకేసుల ఉప సర్పంచ్‌లను ఎన్నుకోబోతున్నారు.



ఎల్.నగరం ఎంపీటీసీ లక్ష్మీదేవి



శభాష్‌పురం ఎంపీటీసీ రామాంజినమ్మ

ఆర్‌యూలో ఇంక్రిమెంట్ల రగడ

- గాలికొదిలేసిన ఉన్నత విద్యాశాఖ
- వర్సిటీపై ఓఎస్‌డీ పెత్తనాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థి సంఘాలు

కర్నూలు అర్బన్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): రాయలసీమ యూనివర్సిటీలో యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా 2016లో ముగ్గురు ప్రొఫెసర్ల నియామకం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వం వీరిని తొలగించిన విషయం తెలిసిందే. కానీ సదరు ప్రొఫెసర్లు కోర్టు ఆర్డర్‌తో వర్శిటీ విధుల్లో కొనసాగుతున్నారు. ఈ ప్రొఫెసర్లకు వర్శిటీలో ఎటువంటి పదవులు, ఇంక్రిమెంట్లు ఇవ్వకూడదని ఉన్నత విద్యామండలి సెక్రటరీ కృష్ణమూర్తి 7 నవంబరు 2024లో రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. వర్శిటీ అధికారులు ఈ లేఖ పట్టించుకోకుండా వారికి ఉన్నత శాఖాపరమైన పదవులు ఇవ్వడమే కాక ఈనెల 24న ఇంక్రిమెంట్లు ఇస్తూ సంతకాలు చేశారు. ఈ తీరు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్శిటీల్లో చర్చకు దారి తీసింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వర్శిటీల్లో అక్రమాలకు తావు లేకుండా పరిపాలన అందిస్తామని చెప్తుంటే రాయలసీమ యూనివర్సిటీ అధికారులు మాత్రం అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకుంటూ వర్శిటీలో అక్రమ నియామకాలతో ముడిపడి ఉన్న ప్రొఫెసర్లకు ఇంక్రిమెంట్లు ఇస్తూ పాలనను భ్రష్టు పట్టిస్తున్నారని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఈ ముగ్గురు ప్రొఫెసర్లకు ఇంక్రిమెంట్ల మంజూరు వెనుక విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఓఎస్‌డీ ఆదేశాల మేరకే జరిగిందని కొందరు ప్రొఫెసర్ల మధ్య చర్చ సాగుతోంది.



ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION

To
The Registrar
Rayalaseema University
Kurnool

ఉన్నత విద్యామండలి ఇంక్రిమెంట్లు ఇవ్వకూడదని జారీ చేసిన సర్క్యులర్

● ఓఎస్‌డీ పెత్తనం తగదు

వర్శిటీ పాలనలో విద్యాశాఖ మంత్రి పెత్తనం వల్ల అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి జోక్యం తగదు. వెంటనే మంత్రి సమగ్ర విచారణ జరిపించి ఆర్‌యూ అధికారులపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి. ఇంక్రిమెంట్ ఆర్డర్ కాపీలను వెంటనే రద్దు చేయించాలి. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతాం.

- సోమన్న, జిల్లా అధ్యక్షుడు, ఏఐఎస్ఎఫ్

● విచారిస్తా

సమస్య ఇప్పుడే నా దృష్టికి వచ్చింది. విచారించి తప్పులుంటే సరి చేసేదానికి ప్రయత్నం చేస్తా. కొత్తగా వచ్చాను. అన్ని గమనించాలి.

- డాక్టర్ వెంకట బసవరావు, ఉపకులపతి

APS RTC

టెండరు ప్రకటన

పల్లె వెలుగు

జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజి, కర్నూలు నందు ప్రతిరోజు తమ సొంత ఖర్చుతో క్యాంటీన్ నడుపుటకు అనుభవము, ఆసక్తి గల క్యాటరింగ్ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజి, కర్నూలు, ప్రిన్సిపాల్ వారి కార్యాలయం నందు తేది.28-03-2025 నుండి తేది.07-04-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గంటల నుండి సా॥5.00 గంటల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.08-04-2025న ఉ॥10.30 గంటల నుండి మ॥2.00 గంటల లోపున జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజి, కర్నూలు, ప్రిన్సిపాల్ వారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు మ.3.00 గంటలకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ https://www.apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఏ సమయములోనైనా, ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.SA/93(1)/2025-ZSTC/KRNL, తేది:26-03-2025

సం/- ప్రిన్సిపాల్, జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్, కర్నూలు.

మ్యాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: #302బి, జైన్ సద్గురు ఇమేజ్ క్యాపిటల్ పార్క్, ఇమేజ్ గార్డెన్స్ రోడ్డు, వీవీపీ హిల్స్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081

టెలి: 040-49951666 ఇ-మెయిల్: co@maximusarc.com

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) క్రింద ప్రకటన

దిగువ వారికి: 1. మెస్సర్స్ ఐశ్వర్య కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహించు దీని డైరెక్టర్ శ్రీ గుడిసి శివన్న, నమోదిత చిరునామా: ఎంజిజి-36, ఎపిహెచ్‌బి కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్: 518302. మరియు గోడౌన్ నం. 48, మార్కెట్ యార్డ్, ఆదోని, కర్నూలు జిల్లా - 518301. 2) మెస్సర్స్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహించు దీని యజమాని శ్రీ గుడిసి శివన్న, గోడౌన్ నం. 48, మార్కెట్ యార్డ్, ఆదోని, కర్నూలు జిల్లా - 518301. 3) మెస్సర్స్ శ్రీ రాజ్యలక్ష్మి ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహించు దీని యజమాని శ్రీమతి గుడిసి లక్ష్మి, గోడౌన్ నం. 48, మార్కెట్ యార్డ్, ఆదోని, కర్నూలు జిల్లా - 518301. 4) శ్రీ గుడిసి శివన్న, తండ్రి జి. పెద్ద లింగన్న, గోడౌన్ నం. 48, మార్కెట్ యార్డ్, ఆదోని, కర్నూలు జిల్లా - 518301. 5) శ్రీమతి గుడిసి లక్ష్మి, భర్త జి. శివన్న, గోడౌన్ నం. 48, మార్కెట్ యార్డ్, ఆదోని, కర్నూలు జిల్లా - 518301. 6) శ్రీ గుడిసి మల్లేశప్ప, తండ్రి జి. పెద్ద లింగన్న, ఇ.నం. 12/292, కురువ కాలనీ, పెద్ద కడబూరు గ్రామం, కర్నూలు జిల్లా - 518323.

డియర్ సర్/మేడమ్

విషయం: మెస్సర్స్ ఐశ్వర్య కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మెసర్స్ శ్రీ రాజ్యలక్ష్మి ట్రేడర్స్ మరియు మెస్సర్స్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ట్రేడర్స్ యొక్క దిగువ ఖాతాల కొరకు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) క్రింద ప్రకటనలు.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద కర్నాటక బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి ద్వారా సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని సదరు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలో తదనంతర వడ్డీ మరియు వ్యయాలతో బకాయిలు రాబట్టుకొనుటకు SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటనలు జారీ చేయడమైనది.

క్ర.సం.	ఖాతా పేరు	డిమాండ్ ప్రకటన తేదీ	12.09.2019 & 29.09.2019 నాటికి బకాయి మొత్తం (రూ.లలో)
1.	మెస్సర్స్ ఐశ్వర్య కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్,	13.09.2019	రూ. 4,07,93,168.00
2.	మెసర్స్ శ్రీ రాజ్యలక్ష్మి ట్రేడర్స్	30.09.2019	రూ. 81,51,143.00
3.	మెస్సర్స్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ట్రేడర్స్	13.09.2019	రూ. 83,08,033.67
		మొత్తం:	రూ. 5,72,52,344.67

పై సదరు ప్రకటనలో పేర్కొన్న బకాయిలు 60 రోజుల గడువు తర్వాత కూడా చెల్లించుటలో మీరు విఫలమైనందున తదనుగుణంగా స్వాధీనతా ప్రకటన జారీ చేయబడుతుంది.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి ద్వారా 16.12.2020న సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకోబడినవి మరియు సదరు తేదీన SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13 (4) క్రింద స్వాధీనతా ప్రకటన జారీ చేయడమైనది. తదనుగుణంగా మెస్సర్స్ ఐశ్వర్య కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మెసర్స్ శ్రీ రాజ్యలక్ష్మి ట్రేడర్స్ మరియు మెస్సర్స్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ట్రేడర్స్ యొక్క బకాయిలు అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది:25.07.2022 కర్నాటక బ్యాంక్ లిమిటెడ్ ద్వారా మా కంపెనీకు అసైన్ చేయబడినది.

రుణగ్రహీతలు/హామీదారులు బకాయిలను పూర్తిగా చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద దిగువ వివరించిన విధంగా మొత్తాన్ని చెల్లించమని కోరుతూ మీకు ప్రకటన ఇవ్వడమైనది.

క్ర.సం.	ఖాతా పేరు	17.03.2025 నాటికి బకాయి మొత్తం (రూ.లలో)
1.	మెస్సర్స్ ఐశ్వర్య కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్,	రూ. 4,58,49,468/-
2.	మెసర్స్ శ్రీ రాజ్యలక్ష్మి ట్రేడర్స్	రూ. 38,36,623/-
3.	మెస్సర్స్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ట్రేడర్స్	రూ. 25,86,219/-
	మొత్తం:	రూ. 5,22,72,310

ఈ ప్రకటన అందిన తేదీనుండి 30 రోజుల లోపు తదనంతర వడ్డీ మరియు వ్యయాలతో 17.03.2025 నాటికి రూ. 5,22,72,310/- (రూపాయలు ఐదు కోట్ల ఇరవై రెండు లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల పది మాత్రమే) పూర్తి బకాయిగా ఉన్నది మరియు దిగువ పేర్కొన్న తనఖా పెట్టబడిన ఆస్తులను విడిపించుకొనగలరు, లేనిచో రూల్స్‌తో SARFAESI చట్టం 2002 తో చదవబడే నిబంధనల క్రింద షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించబడిన సెక్యూర్డ్ ఆస్తులను బహిరంగ వేలం ద్వారా అమ్మకం కొరకు ఉంచబడతాయి.

సెక్యూర్డ్ ఆస్తుల షెడ్యూల్

క్ర.సం.	ఆస్తి వివరణ
1.	i) మెస్సర్స్ ఐశ్వర్య కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన కర్నూలు జిల్లా, ఆదోని, ఆదోని పురపాలక సంఘం, పర్వత పురం గ్రామం, బసపురం రోడ్ వద్ద గల సర్వే నం. 95/ఏ లో ఎ. 1.00 సెంట్ల విస్తీర్ణ పారిశ్రామిక భూమి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** బండి నాగరాజు భూమి, **పశ్చిమం:** విక్రేతల భూమి, **ఉత్తరం:** విక్రేతల భూమి, **దక్షిణం:** బసపురం రోడ్ ii) మెస్సర్స్ ఐశ్వర్య కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన కర్నూలు జిల్లా, ఆదోని, ఆదోని పురపాలక సంఘం, పర్వత పురం గ్రామం, బసపురం రోడ్ వద్ద గల సర్వే నం. 95/ఏ లో ఎ. 1.00 సెంట్ల విస్తీర్ణ పారిశ్రామిక భూమి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** బండి నాగరాజు భూమి, **పశ్చిమం:** విక్రేతల భూమి, **ఉత్తరం:** విక్రేతల భూమి, **దక్షిణం:** విక్రేతల భూమి ఫ్యాక్టరీ షెడ్‌లు, కాటన్ స్టోరేజ్ గోడౌన్‌లు మరియు ఇటువంటి ఇతర భవనాలు గల 31,005 చ.అ.లు (సుమారు) బిల్టప్ ఏరియాలో నిర్మించబడిన గిన్నింగ్ మిల్ విస్తీర్ణం 2 ఎకరాల విస్తీర్ణ మొత్తం భూమి.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8లోని సబ్‌రూల్ 6 నిబంధనల అనుగుణంగా మీకు ఈ ప్రకటన జారీ చేయడమైనది.

తేది: 20.03.2025

ప్రదేశం: హైదరాబాద్

సం/- (ఆర్.వి. రాజు) అధీకృత అధికారి

మ్యాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్, +91 98481 70245

బొప్పాయికి చీరకట్టు..!



పెద్దకడబూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): వేసవి సీజన్ ప్రారంభదశలోనే ఎండలు దంచికొడుతున్నాయి. పగటి వేళల్లో బయటకు వెళ్లాలంటేనే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇక పంటల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. పండ్ల తోటలను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఎండలతో బొప్పాయికి తెగుళ్లు సోకుతున్నాయి. మండలంలోని హనుమాపురం, మేకడోణ, కల్లుకుంట, గంగులపాడు, కంబలదిన్నె వంటి గ్రామాల్లో రైతులు బొప్పాయి సాగు అధికంగా చేశారు. వీటిని కాపాడుకునేందుకు ఆయా గ్రామాల రైతులు వినూత్నంగా ఆలోచించారు. పండ్ల తోటలను కాపాడుకునేందుకు ప్రతి చెట్టుకూ ఓ చీరను చుట్టి ఎండ పడకుండా జాగ్రత్త పడుతున్నారు.

వాహనాలు తుప్పు...



మంత్రాలయం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మోటారు సైకిళ్లు తుప్పుపడుతున్నాయి. దాదాపు ఎన్నో ఏళ్లుగా కర్ణాటక మద్యం, రోడ్డు ప్రమాదాల కేసుల్లో పట్టుబడిన బైక్‌లను సీజ్ చేస్తున్నారు. వీటిని పోలీస్ స్టేషన్ వెనుకాల పార్కింగ్‌లో ఉంచారు. కొన్ని మోటారు సైకిళ్లు, ఆటోలు, తుప్పు పట్టిపోయాయి. వీటిని యజమానులకు అప్పగించడమా..లేక వేలం వేస్తే.. వచ్చిన డబ్బును ప్రభుత్వ ఖజానాకు జమయినా ఎంతో ప్రయోజనంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

చిన్నబోయిన నన్నారి

వేసవి వస్తే ఎవరికైనా మనసు నన్నారి మీదికి పోతుంది. రుచికరమైన సహజ పానీయం ఇది. ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రత్యేకం. ఒకప్పుడు నల్లమలలో మాత్రమే నన్నారి వేర్లు దొరికేవి. ఇప్పుడు రైతులు సాగు చేస్తున్నారు. అయితే ఈ ఏడాది ధర లేక రైతులు దిగాలు చెందుతున్నారు. పెట్టుబడి కూడా రాక తీవ్రంగా నష్టపోతున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి నష్టపోతున్నారు. ధర లేకపోవడంతో పొలాల్లోనే గ్రేడింగ్ చేస్తూ ఆరబెట్టుకుంటున్నారు. జిల్లాలో 100 ఎకరాల్లో నన్నారి సాగు చేశారు. ఆళ్లగడ్డ డివిజన్ పరిధిలో చాగలమర్రి మండలంలో చెంచుగూడెం, చిన్నవంగలి, చాగలమర్రి గ్రామాల్లో 60 ఎకరాలు సాగు చేశారు. రుద్రవరంలో 50 ఎకరాలు సాగులో ఉంది. గత మూడేళ్లుగా నన్నారి(షర్బత్ గడ్డలు) సాగు చేస్తున్నారు.



చిన్నవంగలిలో ధర లేక పొలంలో ఆరబెట్టిన నన్నారి

- నాడు కిలో రూ.550.. నేడు కిలో రూ.150
- కొనేవారే లేక రైతుల ఆవేదన
- దళారుల బెడద అధికం
- కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలంటూ రైతుల వినతి

చాగలమర్రి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి):

ఎకరానికి రూ.2 లక్షలు పెట్టుబడి

ఎకరాల్లో నన్నారి పంట సాగు చేసేందుకు 12 వేల మొక్కలు అవసరం. ఒక్కో మొక్క రూ.2 చొప్పున రూ.24 వేలు ఖర్చు అవుతుంది. కూలీలు, ఇతర ఖర్చులకు రూ.40 వేలు అవుతుంది. మూడేళ్ల పాటు పంట సాగు చేసేందుకు రూ.లక్ష మేర ఖర్చు అవుతుంది. పంట వచ్చాక భూమిలోని నన్నారి గడ్డలు తీసుకునేందుకు ఎకరాకు రూ.50 వేలు ఖర్చు చేయాల్సి ఉంది. పంట దిగుబడులు బాగానే ఉన్నా ప్రస్తుతం ఉన్న ధరకు నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. గతంలో కిలో నన్నారి గడ్డలు రూ.550 అడిగేవారని, ప్రస్తుతం ఇతర ప్రాంతాల వ్యాపారులు కొనుగోలు చేయడానికి రావడం లేదని లోకల్ వ్యాపారులు కిలో 150 నుంచి రూ.180 అడుగుతున్నారని రైతులు వాపోతున్నారు. ఈ ధర వల్ల నష్టపోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు.



కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

రైతులు సాగు చేసిన ఉద్యాన పంటలకు ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. మార్కెట్ సౌకర్యం లేక వ్యాపారులు చెప్పిన ధరకే అమ్ముకుంటున్నారు. రైతులు పంట సాగు చేసి నష్టపోతున్నారు. ఉద్యాన పంటల కొనుగోలుకు దళారుల బెడద లేకుండా చూడాలి. గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలి.

ధర పతనం..

రైతులు ఎంతో ఆశగా సాగు చేసిన నన్నారి గడ్డలకు ధర లేక రైతులు దిగాలు పడ్డారు. ఏడాది పాటు నన్నారి గడ్డలను కాపాడుకుంటూ వచ్చారు. నన్నారి గడ్డలు తవ్వే సమయంలో కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో రైతులు పొలాల్లోనే ఆరబెట్టుకోవాల్సి వస్తోంది. ఒక చిన్నవంగలి గ్రామంలోనే 20 ఎకరాల దాక నన్నారి సాగు చేశారు. ధర లేకపోవడంతో పొలాల్లోనే ఆరబెట్టుకొని కాపలా ఉండాల్సి వస్తోందని రైతులు విలపిస్తున్నారు. గతంలో కిలో రూ.550 ధర పలికేది. ప్రస్తుతం రూ.150 అడుగుతున్నారు. నన్నారి సాగు చేసిన రైతన్నలు నష్టపోతున్నారు. మూడేళ్లుగా పొలంలో నన్నారి సాగుకు ఎకరానికి దాదాపు రూ.లక్ష మేర నష్టం వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు.



నన్నారి గడ్డలను గ్రేడింగ్ చేస్తున్న మహిళా కూలీలు

కొనేవారే లేరు



1.75 ఎకరాల్లో నన్నారి సాగు చేశా. ఎకరాకు రూ.2 లక్షల మేర పెట్టుబడి పెట్టాను. కిలో రూ.150 అడుగుతున్నారు. దీని వల్ల నష్టపోతున్నాం. పంట సాగు చేసే ముందు ధర ఆశాజనకంగా ఉండటంతో అధిక పెట్టుబడి పెట్టి సాగు చేశా. పంట చేతికొచ్చే సమయంలో ధర పడిపోయి నష్టపోవాల్సి వస్తోంది. ప్రభుత్వమే ఆదుకోవాలి. - చంద్ర ఓబుళరెడ్డి, రైతు, చిన్నవంగలి

కష్టానికి తగ్గ ఫలితం లేదు



నాలుగు ఎకరాల్లో నన్నారి షర్బత్ గడ్డల పంట సాగు చేశాను. రూ.6 లక్షల మేర పెట్టుబడి పెట్టాను. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదు. దిగుబడి బాగా ఉన్నా ధర లేదు. వ్యాపారులు ముందుకు రాకపోవడంతో నష్టపోతున్నాం. ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి. గురునాథ్‌రెడ్డి, రైతు, చిన్నవంగలి

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



మూడెకరాల్లో నన్నారి సాగు చేశా. ఎకరాకు రూ.1.50 లక్షలు ఖర్చు చేశా. నన్నారి గడ్డలు తవ్వే సమయానికి ధర తగ్గింది. దీంతో తీవ్రంగా నష్టపోతున్నాం. కష్టానికి తగ్గ ఫలితం లేదు. గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి.
- పి. వెంకటేశ్వర్‌రెడ్డి, రైతు, చిన్నవంగలి



శ్రీశైలంలో నేటి నుంచి ఉగాది మహోత్సవాలు

- నేడు స్వామి, అమ్మవార్లకు భృంగి వాహన సేవ
- అమ్మవారికి మహాలక్ష్మి అలంకారం

శ్రీశైలం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తి పీఠమైన శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు గురువారం నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉగాది మహోత్సవాలు ఈ నెల 31న ముగియనున్నాయి. ఉత్సవాల సందర్భంగా జ్యోతిర్లింగ స్వరూపుడైన మల్లికార్జునస్వామికి విశేష అర్చనలు, మహాశక్తి స్వరూపిణి భ్రమరాంబా దేవికి ప్రత్యేక పూజలు, స్వామివారికి వివిధ వాహన సేవలు నిర్వహిస్తారు. 29న ప్రభోత్సవం, వీరాచార విన్యాసాలు, 30వ తేదీ ఉగాది పర్వదినాన పంచాంగ శ్రవణం, రథోత్సవం నిర్వహిస్తారు. గురువారం ఉదయం స్వామివారి యాగశాల ప్రవేశంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉత్సవాల్లో శివసంకల్పం, గణపతిపూజ, కంకణపూజ, చండీశ్వరపూజ, తదితర పూజలు నిర్వహిస్తారు. రాత్రి 8 గంటలకు స్వామిఅమ్మవార్లకు కల్యాణోత్సవం, ఏకాంతసేవ కార్యక్రమాలు జరుగుతాయి.

- కొనసాగుతున్న భక్తుల రద్దీ



భక్తుల రద్దీ

ఉగాది మహోత్సవాలను పురస్కరించుకుని శ్రీగిరి క్షేత్రం కన్నడిగులతో కిక్కిరిసింది. తమ ఆడపడుచైన భ్రమరాంబ అమ్మవారికి చీరసారెను సమర్పించేందుకు లక్షలాది మంది కన్నడ పాదయాత్రికులతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరావడంతో బుధవారం శ్రీశైల క్షేత్రవీధులన్నీ రద్దీగా దర్శనమిచ్చాయి. ప్రత్యేకించి క్యూలైన్లలో కన్నడ భక్తులు బారులుతీరారు. ఉత్సవాలో భక్తుల తాకిడి దృష్ట్యా నేటి నుంచి గర్భాలయంలో అర్జితసేవలు, స్పర్శ దర్శనాలను నిలిపివేసి అలంకరణ దర్శనంమాత్రమే కల్పిస్తున్నారు. దీంతో వచ్చే భక్తులు మూడు క్యూలైన్ల ద్వారా అలంకారణ దర్శనమే చేసుకోవడం వల్ల దర్శనాలు వేగంగా కొనసాగుతాయని దేవస్థానం అధికారులు తెలిపారు. క్యూలైన్లలో వేచివున్న భక్తులకు దేవస్థానం సిబ్బంది, శివసేవకులు నిరంతరం తాగునీరు, అల్పాహారాన్ని పంపిణీ చేస్తున్నారు. అంతేకాకుండా లడ్డూ కౌంటర్ల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అడిగినన్ని లడ్డూలు ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. దేవస్థానం, వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వివిధ చోట్ల వైద్య శిబిరాలను అందుబాటులో ఉంచారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈఓ ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు.



దర్శనానికి వేచి ఉన్న భక్తులు

'నవోదయ' ఫలితాలు విడుదల

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. విద్యాలయంలో 80 సీట్లకు ఎంపికైన వారి జాబితాను ఆన్‌లైన్‌తో పాటు, పాఠశాల నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచామన్నారు. ఎంపికైన విద్యార్థుల హాల్‌టికెట్ల వివరాలు...

జె1039000	ఎస్1039084	కె1039051
జె1038305	ఎస్1038853	ఎం1038503
జె1039815	ఎస్1039759	ఎం1039918
జె1039896	ఎస్1040065	ఎం1039251
జె1041161	ఎస్1040087	ఎం1038712
జె1038476	ఎస్1038986	ఎం1040199
జె1039906	ఎస్1040316	ఎం1038915
జె1041997	ఎస్1042023	ఎం1042489
జె1039066	ఎస్1042753	ఎం1039407
జె1042003	ఎస్1037851	ఎం1041395
జె1038878	ఎస్1043042	ఎల్1038158
జె1039132	ఎస్1042171	ఎల్1038634
జె1039969	కె1037445	ఎల్1038822
జె1042442	కె1042013	ఎల్1039985
జె1039104	కె1037644	ఎల్1041325
జె1039055	కె1038893	ఐ1037681
జె1041434	కె1040090	ఐ1039551
జె1040259	కె1037864	ఐ1037719
జె1037611	కె1040037	ఐ1039788
జె1042067	కె1037638	ఓ1042037
జె1043148	కె1041242	ఓ1042414
జె1043262	కె1040260	ఓ1039853
జె1039895	కె1041313	బి1038057
జె1043103	కె1040104	ఏ1042420
జె1039881	కె1041183	పి.1038614
ఎస్1039074	కె1040352	ఐ1041594
ఎస్1037613	కె1038239	



శ్రీమఠంలో ప్రదక్షిణలు చేస్తున్న బళ్లారి ఐజీ బీఎస్ లోకేష్ కుమార్, రాయచూరు ఎస్పీ పుట్టు మాదయ్య

రాఘవేంద్రుని సన్నిధిలో ప్రముఖులు

మంత్రాలయం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం బళ్లారి ఐజీ బీఎస్ లోకేష్ కుమార్, రాయచూరు జిల్లా ఎస్పీ పుట్టు మాధయ్య, ప్రముఖ సినీ దర్శకుడు శంకర్, రాయచూరు ఏఎస్పీ హరీష్ కుటుంబ సమేతంగా వేర్వేరుగా మంత్రాలయం వచ్చారు. వీరికి శ్రీమఠం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వీరు గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు వారిని ఆశీర్వదించారు.

ఎక్స్‌గ్రేషియాకు దరఖాస్తు చేసుకోండి

కార్మిక శాఖ ఉపకమిషనర్

కర్నూలు న్యూసిటీ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఈశ్రమ్ కార్డు లబ్ధిదారులు ఎక్స్‌గ్రేషియా కోసం దరఖాస్తు చేసుకోవాలని కార్మిక శాఖ ఉపకమిషనర్ కే.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఎవరైనా అసంఘటిత ఈ శ్రమ్ కార్డు కలిగిఉండి ప్రమాదవశాత్తు మరణించిన, పాక్షిక, పూర్తి అంగవైకల్యం పొంది ఉంటే తక్షణమే సంబంధిత డీఆర్‌డీఏ కార్యాలయంలో తగిన ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 31 వరకు అవకాశం ఉందని మరిన్ని వివరాలకు సమీపంలోని కార్మిక శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నంద్యాల మీదుగా వారాంతపు సమ్మర్ స్పెషల్ రైలు

నంద్యాల నూనెపల్లె, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): నంద్యాల మీదుగా సత్రగచి (కోల్‌కత) నుంచి యశ్వంత్‌పూర్ (బెంగళూరు)వరకు వారాంతపు సమ్మర్‌స్పెషల్ రైలును నడపనున్నట్లు నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్‌లో మొత్తం 8 సర్వీసులు నడుస్తాయని చెప్పారు. వారాంతపు స్పెషల్ రైలు నెం.02683షాలిమార్ నుంచి సమ్మర్ స్పెషల్ రైలు ప్రతి శుక్రవారం ఏప్రిల్ నెలలో 4, 11, 18, 25 తేదీల్లో నంద్యాలలో మధ్యాహ్నం 3.30గంటలకు బయల్దేరి డోన్ మీదుగా యశ్వంత్‌పూర్‌కు అర్ధ రాత్రి 12.55 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో 02684నెంబరు గల యశ్వంత్‌పూర్ నుంచి ప్రతి శనివారం ఏప్రిల్ నెలలో 5, 12, 19, 26తేదీల్లో ఉదయం 4.55గంటలకు బయల్దేరి డోన్ మీదుగా నంద్యాలకు మధ్యాహ్నం 12.20గంటలకు చేరుకొని షాలిమార్‌కు బయల్దేరుతుందని తెలిపారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



గుంతకల్లు మీదుగా..

మద్దికెర: ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బెంగళూరు, కల్బుర్గీ మధ్య వయా గుంతకల్లు అప్ అండ్ డౌన్ ట్రిప్పు ప్రత్యేక రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఎస్ఎంవీటీ, బెంగళూరు, కల్బుర్గీ ప్రత్యేక రైలు నెంబరు 06519 ఈ నెల 28న రాత్రి 9.15 గంటలకు బెంగళూరులో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.40 గంటలకు కల్బుర్గికి చేరుకుంటుందని చెప్పారు. తిరుగు ప్రయాణం రైలు నెంబరు 06520 ఈ నెల 29న ఉదయం 9.35 గంటలకు కల్బుర్గిలో బయలుదేరి అదే రోజు రాత్రి 8 గంటలకు బెంగళూరు చేరుకుంటుందని తెలిపారు. ఈ రైలు ఎల్లంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, మంత్రాలయంరోడ్డు, రాయచూరు, యాద్‌గిరి, శంషాబాద్ స్టేషన్ల మీదుగా గమ్యస్థానానికి చేరుకుంటుందని రైల్వే అధికారులు తెలిపారు.

బాలికల హాస్టల్ తనిఖీ

కర్నూలు లీగల్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు బుధవారం కర్నూలు కలెక్టరేట్ సమీపంలోని బాలికల ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఆనంద నిలయం హాస్టళ్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని సౌకర్యాలు, ఆహార నాణ్యత పరిశుభ్రతను పరిశీలించారు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన బాలికలకు తెలియజేశారు.



బాలికల హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి

మల్లన్న సేవలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

శ్రీశైలం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను బుధవారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. వేదపండితులు ఆయనను ఆశీర్వదించారు.



ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు స్వామి, అమ్మవార్ల చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఈవో తదితరులు

పాల కల్తీ అరికట్టేందుకు ఉప లోకాయుక్త ఆదేశాలు

- ఆంధ్రజ్యోతి వరుస కథనాలపై ఎఫెక్ట్

కర్నూలు లీగల్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సరఫరా చేస్తున్న పాలలో కల్తీని అరికట్టేందుకు రాష్ట్ర ఉప లోకాయుక్త పి. రజని మార్గదర్శకాలు జారీ చేశారు. అనంతపురం పట్టణంలో పాలలో ప్రాణాంతక రసాయనాలు కల్తీ చేసి అమ్మకాలు నిర్వహిస్తున్నారనీ గత నెలలో ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రచురించింది. దీంతో రాష్ట్ర ఉప లోకాయుక్త పి. రజని సుమోటాగా కేసు నమోదు చేసి అధికారులకు గతంలో నోటీసులు జారీ చేసింది. కల్తీని అరికట్టేందుకు పాల ఉత్పత్తి కేంద్రాలు, డైరీలు విక్రయ కేంద్రాలపై వివిధ స్థాయిల్లో తనిఖీలు నిర్వహించి శాంపుల్స్ సేకరించి ప్రజలలో అవగాహన పెరిగేలా చర్యలు తీసుకోవాలని గతంలో ఆదేశించారు.

పీజీ రెండో సెమిస్టర్ ఫలితాలు విడుదల

కర్నూలు అర్బన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఆగస్టులో నిర్వహించిన పీజీ రెగ్యులర్, సప్లిమెంటరీ 2వ సెమిస్టర్ ఫలితాలను పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు విడుదల చేశారు. మరిన్ని వివరాలకు ఆన్‌లైన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

31లోపు దరఖాస్తు చేసుకోండి

కర్నూలు స్పోర్ట్స్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): 2025 సంవత్సరానికి గాను యోగాలో రాష్ట్ర, జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయిలో సహకారం అందించిన వారు ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు బుధవారం తెలిపారు. వివరాలకు https://innovateindia.my.gov.in/pm-yoga-awards వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని డీఎస్‌డీవో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్యాపిలి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మెట్టుపల్లి గ్రామం సమీపంలో సుంకులమ్మ గుడి దగ్గర బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గోపాల్(36) అనే వ్యక్తి మృతి చెందాడు. డోన్ పట్టణంలోని రైల్వే కాలనీకి చెందిన గోపాల్ మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన దేవరకు వచ్చారు. దేవరలో బంధువులతో కలిసి సంతోషంగా గడిపాడు. తిరిగి బైకుపై డోన్‌కు బయలుదేరాడు. మార్గమధ్యలోని సుంకులమ్మ గుడి దగ్గరకు రాగానే బైకు అదుప తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో గోపాల్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూదన్ తెలిపారు.

కోత మిషన్, బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు

బనగానపల్లె, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యాగంటి రహదారిలోని సాయిబాబా ఆలయం సమీపంలో కోతమిషన్ వాహనం ఢీ కొనడంతో బైక్‌పై వెళ్తున్న ఇరువురు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవార జరిగింది. గుత్తి రహదారి వైపు వరి కోత మిషన్ వెళ్తుండగా గుత్తి నుంచి బనగానపల్లెకు మోటార్ బైక్‌పై గడివేముల మండలం మంజనూరు గ్రామానికి చెందిన పెద్దన్న, గోస్పాడు మండలం రాయపాడుకు చెందిన చిన్నకొండయ్య వస్తుండగా ఎదురుగా వస్తున్న వరికోత మిషన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పెద్దన్నకు కాలు విరిగిపోయింది. చిన్నకొండయ్యకు స్వల్పగాయాలయ్యాయి. పెద్దన్నకు బనగానపల్లె వైద్యులు పరీక్షించి నంద్యాల వైద్యశాలకు రెఫర్ చేశారు. బనగానపల్లె ఎస్ఐ దుగ్గిరెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

దేవనకొండ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ కుంకనూరు గ్రామానికి చెందిన రైతు ముంతా చిన్న తిక్కయ్య (57) మృతి చెందారు. వివరాలివీ.. కుంకనూరు గ్రామానికి చెందిన చిన్న తిక్కయ్య సొంతపొలం మూడు ఎకరాలు, కౌలుకు మరో మూడు ఎకరాలలో పంటసాగు చేశారు. అయితే దిగుబడి సరిగ్గా రాకపోవడంతో అప్పులు దాదాపు రూ.7 లక్షలకు పైగా చేరకున్నాయి. కుటుంబ పోషణ కూడా కష్టంగా మారడంతో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగారు. అనంతరం గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వంశీనాథ్ తెలిపారు.



చిన్న తిక్కయ్య(ఫైల్)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్యాపిలి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మెట్టుపల్లి గ్రామం సమీపంలో సుంకులమ్మ గుడి దగ్గర బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గోపాల్(36) వ్యక్తి మృతి చెందాడు. డోన్ పట్టణంలోని రైల్వే కాలనీకి చెందిన గోపాల్ మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో దేవరకు వచ్చారు. తిరిగి బైకు మీద డోన్‌కు బయలుదేరాడు. మార్గమధ్యలోని సుంకులమ్మ గుడి దగ్గరకు రాగానే బైకు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో గోపాల్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూదన్ తెలిపారు.

మాజీ కౌన్సిలర్..

డోన్ టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మాజీ కౌన్సిలర్ మంగమూరి గోపాల్(38) బుధవారం డోన్ నియోజకవర్గం, ప్యాపిలి మండలం మెట్టుపల్లె గ్రామ దేవరకు బైక్‌పై వెళ్లి తిరిగి చిగురుమాను మిట్ట మీదుగా డోన్‌కు వస్తున్న సమయంలో మెట్టుపల్లె గ్రామం దాటాక బర్రెను ఢీకొని కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్యాపిలి పోలీసులు స్థలానికి చేరుకుని మృతదేహాన్ని అంబులెన్సులో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై ప్యాపిలి మండల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గురువారం పోస్టుమార్టం నిర్వహించి మృతుని కుటుంబ సభ్యులకు అప్పగిస్తారు. మృతునికి భార్య సుధారాణి, కుమారుడు సాయి, కుమార్తె శ్రీనిది ఉన్నారు. మృతుడు వైసీపీ మాజీ కౌన్సిలర్‌గా ఉన్నాడు. ప్రస్తుతం రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉండి రాజకీయాల్లో రాణించాడు. అనంతరం మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన సమక్షంలో వైసీపీలో కొనసాగుతున్నాడు.



మంగమూరి గోపాల్ (ఫైల్)

యువకుడి ఆత్మహత్య

కర్నూలు క్రైం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కల్లూరు చౌడేశ్వరి వీధికి చెందిన యశ్వంత్ (21) అనే యువకుడు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్ ఆచారి వడ్రంగి పని చేస్తుంటారు. ఆయన భార్య కూలీ పనులకు వెళ్తుంటారు. యశ్వంత్ కూడా తండ్రి వద్ద వడ్రంగి పనులు నేర్చుకుంటున్నాడు. తరుచూ సెల్‌ఫోన్ చూస్తూ పనికి రాకుండా ఉండటంతో గురువారం ఉదయం తల్లిదండ్రులు మందలించారు. దీంతో కోపంతో యశ్వంత్ సెల్ పగులకొట్టి ఇంట్లోనే ఉండిపోయాడు. తర్వాత భార్య భర్తలిద్దరూ పనులకు వెళ్లారు. ఇంటికి తిరిగి రాగా, కొడుకు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు. స్థానికుల సాయంతో యశ్వంత్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



యశ్వంత్ (ఫైల్)

నేడు బార్ అసోసియేషన్ ఎన్నికలు

కర్నూలు లీగల్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): కర్నూలు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడానికి గురువారం ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, జాయింట్ సెక్రటరీలను ఎన్నుకోవడానికి న్యాయవాదులు ఎన్నికల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం సాయంత్రానికి ఫలితాలు ప్రకటిస్తామని ఎన్నికల అధికారి సి.విజయకుమార్ తెలిపారు.

ఐదు గ్రేడ్లతో అనర్థం

- ఏ ప్రభుత్వ శాఖలో లేనన్ని పంచాయతీ శాఖలో..
- 20 ఏళ్లు పని చేసినా పదోన్నతులు లేక పదవీ విరమణ
- రెండు గ్రేడ్లుగా చేయాలని పంచాయతీ కార్యదర్శుల విజ్ఞప్తి



కర్నూలు కలెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం

కర్నూలు కలెక్టరేట్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఏ ప్రభుత్వ శాఖలో లేని విధంగా ఐదు గ్రేడ్లు పంచాయతీ శాఖలో ఉన్నాయి. మిగతా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల్లో కేవలం రెండు గ్రేడ్లు మాత్రమే ఉంటాయి. అందువల్ల దాదాపు అయిదారేళ్ల వ్యవధిలో పదోన్నతులు లభిస్తాయి. దీనికి పూర్తి భిన్నంగా పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థ ఉంది.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 982 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దాదాపు 890 మంది పంచాయతీ కార్యదర్శులు ఐదు గ్రేడ్లుగా పని చేస్తున్నారు. వీరిలో గ్రేడ్ 1, 2 పంచాయతీ కార్యదర్శుల పదోన్నతి ప్రక్రియ రాష్ట్ర స్థాయిలో కమిషనరేట్ కార్యాలయం పర్యవేక్షిస్తుంది. ఇక గ్రేడ్ 3, 4, 5 పంచాయతీ కార్యదర్శుల పదోన్నతులను జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కార్యాలయం నిర్దేశిస్తుంది. ఈ అధిక గ్రేడ్ల కారణంగా దాదాపు 20 ఏళ్లు పని చేసినప్పటికీ పదోన్నతికి నోచుకోకుండానే పంచాయతీ కార్యదర్శులు పదవి విరమణ చేసిన ఉదంతాలు ఉన్నాయి.

రెండు గ్రేడ్లుగా చేయాలి..

గ్రేడ్ 1, 2 విలీనం చేసి గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శిగా, గ్రేడ్ 3, 4, 5 కలిపి గ్రేడ్ 2గా చేయాలని పలువురు పంచా యతీ కార్యదర్శులు కోరుతున్నారు. బిల్ కలెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు తమ పదోన్నతుల్లో వాటా పొందడం వల్ల సింహభాగం పదోన్నతులు వారికే దక్కుతున్నాయి. తమకు కూడా మినిస్టీరియల్ శాఖల్లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు పదోన్నతుల్లో వాటా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక మండల స్థాయిలో ఉపాధి హామీ, డీఆర్‌డీఏ విభాగాల్లో మండల స్థాయి ఉద్యోగులు కూడా అవుట్ సోర్సింగ్ వారే పని చేస్తున్నారు. కనుక అక్కడ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించి స్థానాలు కేటాయించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఇక గ్రామ పంచాయతీకి సంబంధించి ఇంటి, కొళాయి పన్నుల వసూలు, గ్రామ సభలు, గ్రామ పంచాయతీ సమావేశాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మోటారు రిపేర్లు, జనన, మరణ వివాహ ధృవీకరణ పత్రాల పనుల్లో తలమునకలై ఉన్నారు. సర్వే పనులను ఎంపీడీవో పర్యవేక్షిస్తుండగా.. గ్రామ పంచాయతీ పనులపై ఈవోఆర్‌డీ ఆజమాయిషీ చేస్తున్నారు. ఈ పని తమ వల్ల కాదంటూ మండల కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. దీంతో పంచాయతీ కార్యదర్శి పని అడకతెరలో పోక చెక్కలా తయారైంది. సచివాలయం నుంచి పంచాయతీకి లంకె తెంపేస్తేనే తమకు విముక్తి కలుగుతుందని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అటకెక్కిన జీవో.నెం.2

గతంలో జీవో.నెం.2 ప్రకారం సచివాలయం అధిపతిగా ఉండే పంచాయతీ కార్యదర్శులను తప్పించి వీఆర్వోలకు పట్టం కట్టారు. తమ జీతభత్యాలు తామే పొందే విధంగా పంచాయతీ కార్యదర్శులను సెల్ఫ్ డీడీవోలుగా ప్రకటించారు. అయితే అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా ఆ జీవో అటకెక్కింది. ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు సచివాలయానికి డీడీవోగా వ్యవహరిస్తున్నారు. విపరీతమైన సర్వేల భారం వారిపై పడుతోంది. పైగా సచివాలయ సిబ్బంది ఎవరికి వారికి వారి మాతృ శాఖలు సర్వే నుంచి మినహాయింపునిచ్చాయి. దీంతో సర్వేలు పూర్తికాక పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు.

త్వరగా 1, 2 గ్రేడ్‌గా మార్చాలి



కమిషనరేట్‌లో త్వరితగతిన గ్రేడ్ 1, 2 వారి పదోన్న తులు పూర్తయితే చాలా మంచిది. దిగువనున్న గ్రేడ్ 3, 4, 5 వారి పదోన్నతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. - **గిరి శ్రీకాంత్, కన్వీనర్, నవీన పంచాయతీ కార్యదర్శుల సంఘం**

సచివాలయంతో లంకె తెంపేయాలి



సచివాలయంలో పంచాయతీ కార్యదర్శుల లంకెను తెంపేస్తేనే గ్రామ పంచాయతీలు మనుగడ సాగిస్తాయి. సచివాలయం పని భారం వల్ల కార్యదర్శులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. - **నరేష్, పంచాయతీ కార్యదర్శి, గోవర్ధనగిరి**

శ్రీమఠం ఆభరణాల లెక్కింపుపై విచారణ



వివరాలు సేకరిస్తున్న జిల్లా జేఈవో, మాధవశెట్టి

మంత్రాలయం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠం, ఇతర బ్రాంచులలోని బంగారు, వెండి ఆభరణాలు లెక్కింపుపై జిల్లా జేఈవో పాండురంగారెడ్డి, ఏఏవో మాధవ శెట్టి వివరాలు సేకరించారు. బుధవారం ఏఏవో మాధవ శెట్టి కార్యాలయంలో పెనుగొండ, మహబూబ్‌నగర్, తాడిపత్రి ఆయా మఠాలకు చెందిన బంగారు, వెండి ఆభరణాలను తూకాలు వేసి అధికారులో రికార్డులతో తూకాం చేసి పోల్చి చూశారు. గోవా, పాండిచ్చేరి రాఘవేంద్రస్వామి మఠాలకు వెళ్లి అక్కడున్న ఆభరణాలను లెక్కించి శ్రీమఠానికి, దేవదాయశాఖకు నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. గురుసార్వభౌమ సంస్కృత విద్యాపీఠం రిటైర్డు ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, వెంకటేష్ జోషి, సూరేష్ కోనాపూర్, స్టోర్ ఇన్‌చార్జి రామవేంద్రరావు, గిరిధర్ పాల్గొన్నారు.

స్థలాల కేటాయింపునకు ప్రతిపాదనలు

- చేనేత జౌళిశాఖ ఏడీ నాగరాజు రావు



ఎమ్మిగనూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): టెక్స్‌టైల్ పార్కు, చేనేత శాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజురావు తెలిపారు. బుధవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ మునుపెన్నడూలేని విధంగా కర్నూలు జిల్లా నుంచి చేనేతలు తయారు చేసిన వస్త్రా లను విక్రయించేందుకు మొబైల్ వ్యాన్‌ను ఏర్పాటు చేశామన్నారు. దాని ద్వారా జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చేనేత వస్త్రాలను ప్రదర్శించి విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేనేత మహిళలకు ఉపాధి కల్పించేందుకు నందవరంలోని 40 మంది సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు సంబంధించిన మహిళలకు వివిధ రకాల డిజైన్లు తయారు చేసే శిక్షణ ఇచ్చేందుకు ఓ ప్రాజెక్టు తయారు చేసి ప్రభుత్వానికి పంపామని చెప్పారు. ఎమ్మిగనూరు చేనేత వస్త్రాలకు భౌగోళిక గుర్తింపు వచ్చేందుకు నాబార్డ్‌కు ప్రతిపాదనలు పంపామని చెప్పారు. వారు కూడా భౌగోళిక గుర్తింపు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ గుర్తింపు లభిస్తే చేనేత వస్త్రాలకు మంచి ప్రాధాన్యత ఉండడంతో పాటు అమ్మకాలు పెరిగే అవకాశాలు ఉంటాయన్నారు. గత ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న త్రిఫ్ట్ స్కీంకు సంబంధించి నిధులు మంజూరయ్యే విధంగా సంబంధిత శాఖతో సంప్రదింపులు జరపడంతో రూ.18 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఆ మొత్తం చేనేత సభ్యుల ఖాతాల్లోకి త్వరలో జమవుతాయని తెలిపారు. ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘం ఈ ఏడాది రూ.1.27కోట్ల 96,580 విలువ చేసే ఉత్పత్తులను తయారు చేసిందని అన్నారు. అలాగే రూ.2.50కోట్లు అమ్మకాలు జరిగాయన్నారు. ఎమ్మిగనూరు తోపాటు నియోజకవర్గంలోని చేనేతలు సొసైటీ కింద మగ్గం నేసేందుకు ఎల్లప్పుడూ అవకాశం కల్పిస్తున్నామన్నారు. చేనేత కార్మికులు వినియోగించుకొని ఉపాధి పొందాలని కోరారు.

టీడీపీ కార్యకర్తపై దాడి.. కేసు నమోదు

- బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

దొర్నిపాడు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండుపాపల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త అప్పపోగు రమేష్‌పై అదే గ్రామానికి చెందిన అప్పపోగు వెంకటసుబ్బయ్య, వారి బంధువులు దాడి చేశారని ఏఎస్ఐ రంగయ్య తెలిపారు. మంగళవారం రాత్రి అప్పపోగు రమేష్ ఇంటి వద్ద నిద్రిస్తుండగా అప్పపోగు వెంకటసుబ్బయ్య, బంధువులు ఇంటి వద్దకు వెళ్లి నిద్రిస్తున్న రమేష్‌పై దాడి చేయడంతో గాయాలయ్యాయని అన్నారు. అప్పపోగు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. నంద్యాలలో చికిత్స పొందుతున్న అప్పపోగు రమేష్‌ను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించార

కేఎంసీలో వైద్యులకు పదోన్నతి

కర్నూలు హస్పిటల్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మెడికల్ కాలేజీలో నలుగురు వైద్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నుంచి అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందారు. బుధవారం ప్రభుత్వ బోధనసుపత్రుల్లో పని చేస్తున్న వైద్యులకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డా.డీఎస్‌వీఎల్ నరసింహం జూమ్ కౌన్సెలింగ్ ద్వారా పదోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహించారు. హస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న డా.కే. శివబాల, నగాంజన్, అసోసియేట్ ప్రొఫెసర్‌గా రేడియాలజీ విభాగంలో డా. జి.రాధికను స్టేట్ క్యాన్సర్ హస్పిటల్‌కు, జనరల్ సర్జరీలో డా.ఎస్. విజయ్‌బాబు, నంద్యాల ప్రభుత్వ కాలేజీకి డా.మాధవకృష్ణ కడప రిమ్స్‌కు అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందారు.

అర్ధరాత్రి ఆటో డ్రైవర్ వీరంగం

- ఆటోను లోయలో తోసి ఎత్తుకెళ్లారంటూ డయల్ 100కు కాల్
- అప్రమత్తమైన పోలీసులు
- ఆటో డ్రైవర్ నిర్వాకం గుర్తించి మందలింపు



లోయలో పడిన ఆటోను క్రేన్‌తో తీస్తున్న పోలీసులు



ఆటో డ్రైవర్ మనోజ్

కర్నూలు క్రైం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి ఓ ఆటో డ్రైవర్ వీరంగం సృష్టించాడు. మంగళవారం అర్ధరాత్రి డయల్ 100కు ఫోన్ వచ్చింది. దీంతో డయల్ 100 సిబ్బంది కర్నూలు పోలీసులను అప్రమత్తం చేశారు. రాత్రి డ్యూటీలో ఉన్న డీఎస్పీ బాబుప్రసాద్ సమాచారం అందుకున్న వెంటనే అన్ని చెక్‌పోస్టులను అప్రమ్తతం చేశారు. ఆటో డ్రైవర్ నెంబరు ఆధారంగా ఫోన్ చేసి సమాచారం తీసుకున్నాడు. నంద్యాల చెక్‌పోస్టు, టోల్‌గేటు, గుత్తి పెట్రోల్ బంకు, రింగ్ రోడ్డు తదితర ప్రాంతాల్లో గాలించారు. ఓర్వకల్లు వరకు వెళ్లి పరిశీలించారు. టోల్‌గేట్ దగ్గరకు వెళ్లి సీసీ కెమెరాలు పరిశీలిస్తే నిందితుడు చెప్పిన ఆటో అటు వైపు రాలేదని గుర్తించారు. కాల్వబుగ్గ దగ్గరకు వెళ్లి సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఓ ఆటో లోయలో పడినట్లుగా గమనించారు. తీరా విచారిస్తే ఇదంతా ఆటో డ్రైవర్ నిర్వాకమే అని తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్ నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన వ్యక్తి మనోజ్‌గా పోలీసులు గుర్తించారు. మనోజ్ జమ్మలమడుగు చెందిన మహిళతో వివాహమైంది. భార్య గొడవ పడి జమ్మలమడుగుకు పుట్టింటికి వెళ్లింది. ఆటో డ్రైవర్ తన భార్య కొసం నల్గొండ జిల్లా మిర్యాలగూడ నుంచి వారం రోజులుగా ఆటో నడుపుకుంటూ జమ్మలమడుగుకు బయలుదేరాడు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో నంద్యాల నుంచి రాత్రి 11 గంటలకు బయలుదేరి కర్నూలు వచ్చే సమయంలో ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని కాల్వబుగ్గ వద్ద లోయలో ఆటో పడి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గాయలపాలైన ఆటో డ్రైవర్ విచారిస్తే మద్యం తాగిన మత్తులో తాను ఏమీ మాట్లాడానో తెలియడం లేదని, బ్రెయిన్ సరిగా పని చేయలేదని గాయాలతో పోలీసులకు తెలిపాడు. ప్రమాదం జరిగిన వెంటనే కాల్వబుగ్గ నుంచి హుశేనాపురం మధ్యలో ఉన్న నయారా పెట్రోల్ బంకు వద్దకు వచ్చి పోలీసులకు ఫోన్ చేశానని చెప్పాడు. అనంతరం ఆటోడ్రైవర్‌ను పోలీసులు మందలించి కౌన్సెలింగ్ చేసి పంపించారు. లోయలో పడిన ఆటోను క్రేన్ సాయంతో తీయించారు.

ఇంజెక్షన్‌తో ప్రాణాలు కాపాడారు

- గుండె నొప్పితో ఆసుపత్రికి వచ్చిన వృద్ధుడు
- రూ.40 వేలు విలువ చేసే ఇంజెక్షన్ వేసిన వైద్యులు



రూ.40వేల విలువ చేసే ఇంజెక్షన్ వేస్తున్న వైద్యురాలు కల్పన

పత్తికొండ టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): గుండె నొప్పితో ఆసుపత్రికి వచ్చిన వృద్ధుడికి సకాలంలో ఇంజెక్షన్ వేసి ప్రాణాలు కాపాడారు వైద్యులు. ఈ ఘటన పత్తికొండ ప్రభుత్వాసుపత్రిలో బుధవారం జరిగింది. వివరాలివీ.. దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన నరసన్న (65) అనే వ్యక్తికి తెల్లవారుజామున చాతిలో నొప్పి మొదలైంది. వెంటనే కుటుంబ సభ్యులు వైద్యం కోసం హుటాహుటిన పత్తికొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ వైద్యులు డా.కల్పన నరసన్నకు గుండె సంబంధించి వైద్యపరీక్షలు చేయగా.. గుండె సంబంధిత సమస్య గుర్తించి వెంటనే ప్రభుత్వాసుపత్రిలో నిల్వ ఉంచిన రూ.40వేల ఇంజెక్షన్‌ను వేసి ప్రథమ చికిత్స చేయి ప్రాణాలు కాపాడి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. డా.కల్పన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుండెపోటు వచ్చినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ప్రభుత్వం విలువైన ఇంజెక్షన్లు అందుబాటులో ఉంచిందని, ఆ ఇంజెక్షన్లు వేసి ప్రాణాలు కాపాడుకోవచ్చని చెప్పారు.



ఆర్మీలో ఉద్యోగాలు

అడ్మిషన్ ప్రారంభమైనవి. అర్హత : 10th పాస్/ ఇంటర్, వయస్సు 17 1/2 నుండి 21. వ్రాత పరీక్ష తెలుగు/ ఇంగ్లీష్ 100 % గ్యారెంటీ శిక్షణ. స్టార్ కోచింగ్ సెంటర్, నంద్యాల. సెల్ : 87908 44959. (Since 1999) హాస్టల్ వసతి కలదు. AJL-236360

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647 AJA-226998

CHANGE OF NAME

I, **OBULAPURAM SIVALAKSHMAMMA** (OLD NAME), W/O.Obulapuram parameswara reddy, R/O.H NO: 4-99, Seetharamapuram, Bethamcherla, Nandyal Dist, A.P, have changed my name as **POLAGARI SIVA LAXMAMMA** (NEW NAME), W/O. Obulapuram parameswara reddy AJL-229595

ఆంధ్రజ్యోతి
99854 02121
99854 11364

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/ క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి



పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ న్యాయాధికారి మల్లేశ్వరి

కర్నూలు లీగల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని కర్నూలు సీనియర్ సివిల్ న్యాయాధికారి టి.మల్లేశ్వరి అన్నారు. బుధవారం కర్నూలు రూరల్ మండలం ఈ. తాండ్రపాడులోని ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. పోక్సో చట్టంలో కఠిన శిక్షలు ఉన్నాయని, 18 సంవత్సరాల లోపు బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి ఈ చట్టం ఉపకరిస్తుందన్నారు. పోక్సో కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు ఉన్నాయని, పిల్లలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్.1098కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మీశైలజ, టీచర్లు విజయలక్ష్మి, డేవిడ్, రవిశేఖర్, సునిల్, సర్పంచ్ బాలపీరా పాల్గొన్నారు.

'మాదిగలకు న్యాయం చేయాలి'

కర్నూలు కలెక్టరేట్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ రిజర్వేషన్‌లో మాదిగలకు ఎక్కువ రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ కోరారు. బుధవారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ బి.నవ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 జనాభా గణాంకాల ప్రకారం ఎస్సీ వర్గీకరణకు ఏబీసీ మూడు గ్రూపులుగా విభజిస్తూ ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజాన్ మిశ్రా ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందన్నారు. గతంలో మాదిగలకు 7 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కులగణాంకాల రోస్టర్ పేరుతో మాదిగలకు 6 శాతం, మాలలకు 8 శాతం ఇతరులకు ఒక శాతం నివేదిక సమర్పించారు. కార్యక్రమంలో భూరాపురం రాజు, మీసాల బాబు, సూరిబాబు, దేవిపుత్ర రాజశేఖర్ పాల్గొన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు కృషి

కర్నూలు న్యూసిటీ, మార్చి 26(ఆంధ్రజ్యోతి): నగరంలోని 50 వార్డులో కుక్కల నియంత్రణకు కృషి చేస్తున్నట్లు టీడీపీ ఇన్‌చార్జి బోయ మణిష్ నాయుడు అన్నారు. గత కొద్దిరోజులుగా వార్డులో చిన్నారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న వీధి కుక్కలను నగర పాలకకు సంబంధించిన ఏజెన్సీ బృందం బుధవారం పట్టుకెళ్లారు. ఈ సందర్భంగా మణిష్ నాయుడు మాట్లాడుతూ వీధి కుక్కల సమస్యను మంత్రి టీజీ భరత్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి కార్పొరేషన్ అధికారులకు సమాచారం ఇచ్చారని అన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కర్నూలు ఎడ్యుకేషన్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఫ్యాప్టో కర్నూలు జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక ఎస్టీయూ సలాంఖాన్ భవనంలో ఫ్యాప్టో రాష్ట్ర కో-చైర్మన్ కాకి ప్రకాష్‌రావు అధ్యక్షతన ఈ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా సేవాలాల్ నాయక్, జనరల్ సెక్రటరీగా జి.భాస్కర్, కో చైర్మన్‌గా వై.నారాయణ, జి.వెంకట్రాముడు, గులాబి బాషా, రాజేష్, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా రవికుమార్, టీకే జనార్దన్, ఎస్.ఇస్మాయిల్, కోశాధికారిగా ఎన్.రంగన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నవీన్ పాటి, ఎస్.గోకారి, గట్టు తిమ్మప్ప, మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టులో
G.O.P. No: 15/2025
ఈ.సతీష్‌కుమార్‌గౌడ్ .... అర్జీదారు
(ఎదురి)
Nil ..... రెస్పాండెంట్లు
జనరల్ నోటీసు
కర్నూలు జిల్లా, కల్లూరు మం, కల్లూరు గ్రామ ప్రజలకు తెలియజేయడము ఏమనగా పై నెంబరు G.O.P. లో ఈడిగ వెంకట తీక్షిత్ గౌడ్ మైనరుగా ఉన్నాడి మైనరు గార్డియన్‌గా అర్జీదారు అయిన ఈ.సతీష్‌కుమార్ గౌడ్, తండ్రి : ఈడిగ రామచంద్ర గౌడ్, ఇంటి నెం: 4-56, తొగర్చేడు గ్రామం, క్రిష్ణగిరి మండలం, కర్నూలు జిల్లా అను నతడు తనను నియమించి మైనరు పేరునవున్న షెడ్యూలు ఆస్తిని మైనరు సంరక్షణ కొరకు విక్రయించుటకు పర్మిషన్ ఇప్పించమని కోరుతూ పై కోర్టులో అర్జీదాఖలు చేసినాడు. ఇందుపైన ఎవరికైనా ఆక్షేపణ ఉన్నా 21-4-2025వ తేదిన పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షమున విచారించి తీర్మానించబడును.
షెడ్యూలు : కర్నూలు జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, కల్లూరు గ్రామం, గీతా నగర్‌లో సర్వేనెం: 135, 156, 155 & 157లో ఇంటి ప్లాటు నెంబర్: 203, వీస్తీర్ణం : 560 అడుగులు లేదా 66.22 చదరపు గజాలు.
బి.పుల్లయ్య
అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు.


పీఎఫ్ బకాయిలు చెల్లించాలి

కర్నూలు న్యూసిటీ, మార్చి 26(ఆంధ్రజ్యోతి): వీబీసీఎల్ కంపెనీలో పని చేసిన కార్మికుల పెండింగ్ పీఎఫ్ బకాయిలు చెల్లించాలని వీబీసీఎల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఆదిశేషన్న డిమాండ్ చేశారు. బుధవారం పీఎఫ్ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012 నుంచి బకాయిలు పెండిం గ్‌లో ఉన్నాయని, వాటిని యాజమాన్యం చెల్లించే విధంగా ఒత్తిడి తీసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, లక్ష్మన్న, ఆనంద్ ప్రసాద్, అంజన్న, మూర్తి, సుంకన్న పాల్గొన్నారు.

రైతుబజారులో నేడు క్లీన్ అండ్ గ్రీన్

కర్నూలు అగ్రికల్చర్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): సి.క్యాంపు రైతుబజారులో గురువారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు ఎస్టేట్ అధికారి కళ్యాణమ్మ, హార్టికల్చర్ అధికారి శివకుమార్ తెలిపారు. బుధవారం రైతుబజారులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుబజారును పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా గురువారం చెత్తా చెదారం తొలగింపుతోపాటు డ్రైనేజీని శుభ్రం చేయనున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ కర్నూలు నాల్గవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
G.O.P. No. 17/2025
పి.హసీనా ....అర్జీదారురాలు
(ఎదురి)
పి.మస్తానమ్మ వగైరా ... రెస్పాండెంట్లు
జనరల్ నోటీసు
కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, వీకర్ సెక్షన్ కాలనీ ప్రజలకు తెలియజేయడమేమనగా పై నంబరు G.O.P. లో (1) పి.అబ్దుల్లా వయస్సు 7 సం॥లు (2) పి.షాకీర్, వయస్సు 6 సం॥లు, మైనర్లుగా ఉన్నారని మైనర్ల గార్డియన్ గా అర్జీదారురాలు మరియు మైనర్ల తల్లి అయిన పి.హసీనా, భర్త లేట్ బడే సాహెబ్, వయస్సు 25 సం॥లు ఇంటి.నెం. 76- 97-469, వీకర్ సెక్షన్ కాలనీ, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా అను ఆమె తనను మైనర్ల గార్డియన్‌గా నియమిస్తూ రెస్పాండెంట్ల వద్ద ఉన్న మైనర్లను తన కస్టడీకి అప్పగించమని కోరుతూ పై కోర్టులో అర్జీదాఖలు చేసినది. ఇందులో ఎవరికైనా ఆక్షేపణ ఉన్న 28-04-2025 వ తేది పగలు 10:30 గం॥ పైకోర్టులో హాజరై తెలుపు కొనవలెను. లేని యడల పరోక్షమున విచారించి తీర్మానింపబడును.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
యం.మురళీ మోహన్ రెడ్డి, యం. పుష్పలలితమ్మ, జి. రాజేష్ గౌడ్
అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు
ఫోన్: 94402 44845


శ్రీ సుంకులా పరమేశ్వరి దేవత దేవస్థానం
కె.నాగలాపురం గ్రామం, గూడూరు మండలము, కర్నూలు జిల్లా.
అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానమునకు విద్యుత్ అలంకరణ, జనరేటర్, పూల అలంకరణ, రథమునకు అలంకరణ చేయుట కోసం కొటేషన్స్ పిలువడమైనది. సదరు వివరముల కొరకు దేవస్థానము ఆఫీసు నందు సంప్రదించగలరు.
ఇట్లు : సం/- బి.వి.నరసయ్య
కార్యనిర్వహణాధికారి, సెల్ : 94407 25936

పెంచిన ఇంటి పన్నులు రద్దు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్
- కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, ప్రజలు

కర్నూలు న్యూసిటీ, మార్చి 26(ఆంధ్రజ్యోతి): నగర పాలక పరిధిలో పెంచిన ఇంటి పన్నులు రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని, క్యాప్ ఆటోలను తిరిగి పునరుద్ధరించాలని, మరో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట వివిధ కాలనీల ప్రజలతో కలిసి ధర్నా చేశారు. ఈసందర్భంగా గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ సీపీఎం ఆధ్వర్యంలో మార్చి 8 నుంచి ప్రజా చైతన్య యాత్ర పేరుతో నగరంలో వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 196, 197, 198 జీవోలతో ప్రతి సంవత్సరం 15 శాతం ఇంటి పన్నులు పెంచేలా చేసిందని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని చెప్పిన చంద్రబాబు ఆ జీవో ను అలాగే కొనసాగించి ప్రతి సంవత్సరం ప్రజలపై 15 శాతం పన్నులు వేస్తున్నారన్నారు. టిడ్కో గృహాలలో కనీస వసతులు కల్పించాలన్నారు. అనంతరం అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.నిర్మల, టి.రాముడు, పాతబస్తీ కార్యదర్శి రాజశేఖర్, సాయిబాబా, సుధాకరప్ప, నరసింహులు, విజయ్, షరీఫ్, అబ్దుల్లా పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

కర్నూలు కల్చరల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): కర్నూలు ఆకాశవాణి కేంద్రంలో పనిచేస్తూ పదవీ విరమణ చేసిన గాయకుడు, పుస్తక సేకర్త రంగస్వామి బుధవారం ఘంటసాల పాటల పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి వితరణగా అందజేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో సహాయ గ్రంథాలయాధికారి వజ్రాల గోవిందరెడ్డికి వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వజ్రాల గోవిందరెడ్డి మాట్లాడుతూ పుస్తక సేకర్తలు జిల్లా గ్రంథాలయ సంస్థకు తమ వద్ద ఉన్న పుస్తకాలు వితరణ చేయవచ్చని, అలా వచ్చిన పుస్తకాలను పాఠకుల సౌలభ్యం కోసం అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఘంటసాల వెంకటేశ్వరరావు పాడిన శాస్త్రీయ గీతాలతోపాటూ, సినీ, భక్తి పాటల పుస్తకాలు, అలాగే భగవద్గీత పద్య పుస్తకాలు అందజేసిన రంగస్వామికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ నసిమా, గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఘంటసాల పాటల పుస్తకాలు వితరణ చేస్తున్న రంగస్వామి

మహిళలు ఆర్థికంగా ఎదగాలి: పీడీ



మాట్లాడున్న డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి

కల్లూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగాలని డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండలం కృష్ణానగర్‌లో ఉన్న శాంతి మహిళా సమాఖ్య భవనంలో పొదుపు మహిళలకు పెరటి కోళ్ల పెంపకం, వాక్సినేషన్, మార్కెటింగ్‌పై శిక్షణ ఇచ్చారు. సెర్ప్, ఈపర్స్ సంస్థ భాగస్వామ్యంలో ఈ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం పుష్పావతి, ఈపర్స్ సొసైటీ డాక్టర్ శ్రవంతి, పశుసంవర్ధక శాఖ డాక్టర్ అనిల్, మండల సమాఖ్య అధ్యక్షురాలు జుబేదా పాల్గొన్నారు.

అనాథ వృద్ధుడిని ఆదరించారు

కర్నూలు హాస్పిటల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎదుట రోడ్డు డివైడర్‌పై పడి ఉన్న 70 ఏళ్ల వృద్ధుడిని వార్డులో చేర్పించారు. అనాథగా పడి వున్న వృద్ధుడిపై 'నాన్న రోడ్డున పడ్డారు' అన్న ఆంధ్రజ్యోతి కథనంపై అధికారులు స్పం దించారు. వృద్ధుడిని 108 సిబ్బంది అంబులెన్సులో క్యాజువాల్టీకి తరలించారు. అక్కడ పరీక్షలు నిర్వహించి ఆర్థో రెండో యూనిట్‌కు తరలించి, వైద్యులు మెరుగైన సేవలు అందిస్తున్నారు.



ఆర్థో విభాగంలో చికిత్స పొందుతున్న వృద్ధుడు

ఆస్తి పన్నుకు 50 శాతం వడ్డీ మాఫీ



పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కమిషనర్

కర్నూలు న్యూసిటీ, మార్చి 26(ఆంధ్రజ్యోతి): భవనాలు, ఖాళీ స్థలాలపై ఉన్న బకాయిలకు మాత్రమే 50 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుందని కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ తెలిపారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలోని పన్ను వసూళ్ల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనాలు, ఖాళీ స్థలాలకు సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతోపాటు, పాత బకాయిలన్నీ ఏక మొత్తంలో చెల్లిస్తేనే 50 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుం దన్నారు. ఇప్పటికే వడ్డీతో చెల్లించిన బకాయిదారులకు వచ్చే ఆర్థిక సంవ త్సరంలో సర్దుబాటు చేస్తామన్నారు. ఈనెల 31తో ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని, ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ దినాల్లో సైతం పన్ను వసూళు కేంద్రాలు, ప్రత్యేక కౌంటర్లు తెరిచే ఉంటాయన్నారు. ఆయన వెంట మేనేజర్ చిన్నరాముడు ఉన్నారు.

జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయండి

కర్నూలు న్యూసిటీ, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 4న కర్నూలులో జరిగే జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. బుధవారం సీఆర్ భవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో వైఫల్యం చెందారన్నారు. కె.జగన్నాథం, బి.గిడ్డయ్య, కౌలు తిమ్మయ్య, రాజాసాహెబ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'సీనియర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి'

కర్నూలు కలెక్టరేట్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ శాఖలో పని చేస్తున్న కర్నూలు అర్బన్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డిపై చర్యలు తీసుకోవాలని రాయలసీమ యువజన పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రాయలసీమ యువజన పోరాట సమితి అధ్యక్షుడు వీవీ నాయుడు మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి అక్రమ మార్గంలో పదోన్నతులు పొందారని ఆరోపించారు. కార్యక్రమంలో భరత్ కుమార్, రామిరెడ్డి, హరిగౌడు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

ఓర్వకల్లు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు సాధించవచ్చునని టీడీపీ సీనియర్ నాయకుడు చదువుల సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాలకొలను గ్రామంలో వ్యవసాయ శాఖ రైతు సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వ్యవ సాయ శాఖ అధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అధికారులు కాశీం, శ్రీకాంత్, శివ, భాస్కర్, నాగలక్ష్మమ్మ, అనురాధ, చైతన్య పాల్గొన్నారు.

భక్తులకు వైద్య శిబిరం

కర్నూలు హాస్పిటల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయ ఏవో కె.అరుణ బుధవారం నల్లమల అటవీ ప్రాంతమైన పెచ్చెర్వు వద్ద శ్రీశైలం భక్తులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసింది. భక్తులకు మందులు, ఓఆర్‌ఎస్‌తో కూడిన మంచినీరు అందించారు.

గూడూరులో మార్కెట్ వేలం

గూడూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): గూడూరు నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం మార్కెట్ వేలం కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. దినసరి కూరగాయల మార్కెట్ వేలం రూ.10 లక్షల 41వేలకు పాటాదారుడు ఆదాము దక్కించుకున్నారు. అలాగే గొర్రెల మాంసం వేలం రూ.39వేల రెండు వందలకు జాకీర్ దక్కించుకోగా, గొర్రెల మార్కెట్ వేలం రూ.35 రెండు వందలకు జాకీర్ దక్కించుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

ఇంటర్‌లో అక్రమ అడ్మిషన్లు అరికట్టాలి

ఆర్‌ఐవో కార్యాలయం ఎదుట ఏఐఎస్‌ఎఫ్ నిరసన

కర్నూలు ఎడ్యుకేషన్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ ఇంటర్ జూనియర్ కళాశాలలో జరుగుతున్న అక్రమ అడ్మిషన్ల ను అరికట్టాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆర్‌ఐవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు సోమన్న, కార్యదర్శి శాబీర్‌బాషా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు ర్యాంకులతో ఆయా కళాశాలల ఫ్లెక్సీలు వేస్తూ ప్రచారం చేసుకుంటూ పిల్లల తల్లిదండ్రులను మభ్య పెడుతున్నారన్నారు. అనంతరం ఆర్‌ఐవో గురువయ్యశెట్టికి ఏఐఎస్‌ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షులు అబి, నాని, శ్రీను, పురుషోత్తం, షఫీ పాల్గొన్నారు.

రిజర్వాయర్‌ను నీటితో నింపాలి: సీపీఎం

కల్లూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెన్నరాయుని తిప్ప రిజర్వాయర్‌ను నీటితో నింపి పది గ్రామాలకు తాగు, సాగునీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం కల్లూరు మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని మండల కార్యదర్శి కె.కృష్ణ, మధు ఆధ్వర్యంలో కల్లూరు తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈసందర్భంగా జి.రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్య పరిష్కారంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. దూపాడు ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో డ్రైనేజీ, తాగునీరు సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలిచ్చి, ఎల్‌పీఎం నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాపర్లపాడు, ఎర్రకత్వ, కొంగనపాడు గ్రామాలకు రహదారి నిర్మా ణాలను పూర్తి చేయాలన్నారు. ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కల్లూరు ఇన్‌చార్జి తహసీల్దారు శివరామ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో షేక్షావలి, శాంతమ్మ, శ్రీను, ఆంజనేయులు పాల్గొన్నారు.



ఇన్‌చార్జి తహసీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

కర్నూలు హాస్పిటల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): నగరంలోని గాయత్రీ ఎస్టేట్ గురుదత్త పాలిక్లీనిక్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకుని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ బి.శంకర్‌శర్మ బుధవారం పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందన్నారు. ఈ మాసంలో ఉపవాసం ఉండటం వల్ల వారికి శరీరం, మనస్సుపై నియంత్రణ కలుగుతుందని, దాన, ధర్మాలు చేయడం వల్ల అంతా మంచి జరుగుతుందని అన్నారు.

హెడ్ కానిస్టేబుల్ మృతి

- 'పది' పరీక్షకు హాజరైన కుమార్తె

కర్నూలు క్రైం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): కర్నూలు ఏపీఎస్పీ బెటాలియన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ మౌలాలి మంగళవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. రెండో కుమార్తె టీనా ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాస్తోంది. తండ్రి మృతి చెందిన బాధలోనూ బుధవారం ఫిజికల్ సైన్స్ పరీక్షకు హాజరైంది. హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల బెటాలియన్ అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు.

శాశ్వత లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం

కర్నూలు లీగల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): శాశ్వత లోక్ అదాలత్‌ల ద్వారా కక్షిదారులు తమ వివాదాలను సత్వరంగా పరిష్కరించుకోవచ్చని శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షుడు ఎం.వెంకట హరినాథ్ తెలియజేశారు. బుధవారం కర్నూలు చెందిన ఎ.మురళీధర్ బ్యాంక్ ఆఫ్ బరోడాపై దాఖలు చేసిన కేసును సత్వరంగా రాజీ మార్గంలో పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. మురళీధర్ తండ్రి తిమ్మప్ప కర్నూలు బ్యాంక్ ఆఫ్ బరోడాలో రూ.11.29 లక్షలను డిపాజిట్ చేశారు. డిపాజిట్‌కు నామినీగా తన భార్య ఉంచారు. అయితే ఆ తర్వాత తిమ్మప్ప మృతి చెందడంతో ఆయన భార్య, కూతురు ఆ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవడానికి యత్నించారు. అయితే.. ఆ డబ్బులో తనకు కూడా సమాన హక్కు ఉందని ఎ.మురళీధర్ బ్యాంకుకు నోటీసు ఇచ్చాడు. అయితే బ్యాంకు అధికారులు అందుకు తిరస్కరించారు. దీంతో ఫిర్యాది శాశ్వత లోక్ అదాలత్‌ను ఆశ్రయించగా.. ఇరుపార్టీలకు ఆమోదయోగ్యకరంగా వివాదాన్ని పరిష్కరించినట్లు శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షుడు వెంకటహరినాథ్ తెలిపారు.

సీఐ, ఎస్‌ఐలపై చర్యలు తీసుకోవాలి

న్యాయవాదుల నిరసన

కర్నూలు లీగల్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): హైకోర్టు న్యాయవాది మహేంద్రనాథ్ రెడ్డి పట్ల అనుచితంగా వ్యవహరించిన కర్నూలు త్రీటౌన్ సీఐ, ఎస్‌ఐలపై ఎస్పీ వెంటనే చర్యలు తీసుకోవాలని కర్నూలు న్యాయవాదులు డిమాండ్ చేశారు. హైకోర్టు న్యాయవాది పట్ల అనుచితంగా వ్యవహరించడమే కాకుండా అక్రమ కేసులను బనాయించారని న్యాయవాదులు బుధవారం తమ కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. న్యాయవాదులు చట్టాల మేరకు ప్రశ్నిస్తే పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు బార్ అసోసియేషన్ కార్యాలయం ఎదుట త్రీటౌన్ సీఐ, ఎస్‌ఐలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు మురళిమోహన్, హరినాథ్ చౌదరి, బాల సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి, కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో అక్రమ నిర్మాణాలపై కొరడా

- నేడు లాడ్జీలన్నీ తనిఖీ చేస్తా
- కుడా చైర్మన్ సోమిశెట్టి

కర్నూలు న్యూసిటీ, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో అక్రమణ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సాయంత్రం నగరంలోని కుడా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టారని మండిపడ్డారు. కొన్ని లాడ్జీలకు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించలేదని, తాను, సిబ్బందితో గురువారం అన్ని లాడ్జీలో తనిఖీలు చేపడతామని హెచ్చరించారు. ఆ లోపు క్రమబద్ధీకరణ చేయించుకొని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ఐదేళ్లలో కుడాకు తీరని నష్టం వాటిల్లిందని, జీప్లస్-2 నిర్మాణాలకు అనుమతులు తీసుకుని అదనపు అంతస్తులు నిర్మించారని, మరి కొందరు ఇళ్లలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టాలని కోరారు.

రేపు 'మీ సమస్య.. మా పరిష్కారం'

కర్నూలు అర్బన్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు 'మీ సమస్య మా పరిష్కారం' కార్యక్రమాన్ని శుక్రవారం మంత్రి టీజీ భరత్ ప్రారంభించనున్నట్లు బుధవారం మంత్రి కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే కార్యక్ర మాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి కలెక్టర్ రంజిత్ బాషాతోపాటు అన్ని శాఖల అధికారులు హాజరవుతారని తెలిపారు.

వంతెన నిర్మాణం పూర్తి చేయాలి

కోడుమూరు రూరల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోరంట్ల వద్ద హంద్రీ నదిపై చేపట్టిన వంతెన నిర్మాణం పనులను పూర్తి చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం బృందం గ్రామాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. సీపీఎం నాయకులు గఫూర్‌మియా, వీరన్న మాట్లాడుతూ వంతెన నిర్మాణం పూర్తయితే క్రిష్ణగిరి, వెల్దుర్తి, డోన్ మండల గ్రామాల ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మునిస్వామి, నరేష్, మాదన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బుచ్చి బాబు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

కర్నూలు అర్బన్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ నాగప్ప తనయుడు, మాజీ డీసీసీ ఉపాధ్యక్షుడు బుచ్చి బాబు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ డీసీసీ సుధాకర్ బాబు అన్నారు. బుధవారం తెల్లవారు జామున ఆయన మృతి వార్త తెలుసుకున్న ఆయన కోడుమూరు కాంగ్రెస్ ఇన్‌చార్జి అనంత రత్నం మాదిగ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బజారన్న, ఖాజాహేసేన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు భౌతిక కాయానికి నివాళి అర్పించారు.

నిత్యావసరాలు సక్రమంగా అందజేయాలి

సి.బెళగల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): కార్డుదారులకు నిత్యావసర సరుకులు సక్రమంగా అందజేయాలని సీఎల్‌డీటీ నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పోలకల్లు, సి.బెళగల్ గ్రామాల్లో ఆయన చౌకదుకాణాలను తనిఖీ చేశారు. ఆయన వెంట వీఆర్వోలు ఉన్నారు.

వినియోగంలోకి ఇండోర్ స్టేడియం

కర్నూలు అర్బన్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): రాయలసీమ యూనివర్సిటీలో ఇండోర్ స్టేడియాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చామని ఉపకులపతి డాక్టర్ వెంకట బసవరావు అన్నారు. బుధవారం మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ సహకారంతో రూ.10లక్షలతో ఆధునీకరణ పనులు పూర్తి చేసుకున్న ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించారు. రిజిస్ట్రార్ విజయ కుమార్ నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ శివకిషోర్ పాల్గొన్నారు.

కేవీఆర్‌లో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టు

కర్నూలు స్పోర్ట్స్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): యూనివర్సల్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కేవీఆర్ మహిళా డిగ్రీ కాలే జీలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కట్టా వెంకటేశ్వర్లు, కేవీఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.వీవీఎస్ కుమార్ హాజరై మాట్లాడారు. అనంతరం బ్లాక్ బెల్టు, బ్రౌన్ బెల్టులు సాధించిన విద్యార్థినులకు బెల్టులతో పాటు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ దేవికారాణి, డిపార్టు మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జి విష్ణువందన పాల్గొన్నారు.

1న రాతిదూలం పోటీలు

తుగ్గలి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కడమకుంట్లలో చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా రాతిదూలం పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మస్తాన్‌బీ, పంచాయతీ సలహాదారుడు సయ్యద్ సుల్తాన్ తెలిపారు. వివరాలకు 9701382373 నంబర్లో సంప్రదించాలన్నారు.

బాధిత రైతులకు పరిహారం



చెక్కులను అందజేస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఆదోని, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): వన్య ప్రాణుల దాడిలో పశువులను కోల్పోయిన బాధిత రైతులకు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బుధవారం పరిహారాన్ని అందించారు. బుధవారం కార్యాలయంలో అటవీ అధికారులతో కలిసి ఆయన చెక్కులు అందజేశారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 2023-24, 2024-2025 సంవత్సరాల్లో 14 మంది రైతులు పశువులు కోల్పోయారని, వారికి రూ. 1,79,600 పంపిణీ చేశామన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ


చర్చిలో తోఫా పంపిణీ చేస్తున్న వెల్లాల మధుసూదన్ శర్మ

ఆదోని అగ్రికల్చర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అమరావతి నగర్ బెరాక చర్చిలో పాస్టర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో ముస్లింలకు బీజేపీ నాయకుడు వెల్లాల మధుసూదన్ శర్మ చేతుల మీదుగా రంజాన్ తోఫా పంపిణీ చేశారు. పండుగలను కుల, మతాలకతీతంగా సామరస్యంతో జరుపుకోవాలని సూచించారు. మహబూబ్ బాషా, వీరేష్, నబీరసూల్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు

ఆదోని టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): పురపాలక పారిశుధ్య కార్మికులకు బుధవారం ఎమ్మెల్యే పార్థసారధి వస్త్రాలు, సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులు పంపిణీ చేశారు. కరోనా తర్వాత కార్మికు లకు వస్త్రాలు ఇతర వస్తువులను అందించలేక పోయామన్నారు. కమిషనర్ కృష్ణ, అసిస్టెంట్ కమీషనర్ డా అనుపమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.


వస్త్రాలను ఇస్తున్న ఎమ్మెల్యే

రీ సర్వేను వినియోగించుకోండి



రైతులతో ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

ఆదోని రూరల్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేను వినియోగించుకోవాలని తహసీల్దార్ శివరాముడు సూచించారు. బుధవారం మండలంలోని కడితోట గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెండో విడత రీ సర్వేకు కడితోట గ్రామాన్ని ఎంపిక చేశామని, రైతులు తమ భూ సమస్యలను దగ్గరుండి పరిష్కరించుకోవాలని తెలిపారు. గ్రామంలో 1,138 ఎకరాల భూమి ఉందన్నారు. ఇక్కడ పూర్తయ్యాక హనవాళ్ గ్రామంలో రీ సర్వే చేస్తామని తెలిపారు.

మార్కెట్ వేలం మళ్లీ వాయిదా


మార్కెట్ వేలంలో పాల్గొన్న కాంట్రాక్టర్లు

ఆదోని టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): కమిషనర్ కృష్ణ చాంబర్‌లో బుధవారం నిర్వహించిన ఝాన్సీ లక్ష్మీబాయి కూరగాయల మార్కెట్ వేలం మళ్లీ వాయిదా పడ్డాయి. సర్కారు పాటను రూ.76 లక్షలకు నిర్ణయించడంతో వ్యాపారులు అభ్యంతరం తెలిపారు. సర్కారు పాటను తగ్గిస్తేనే పాల్గొంటామని కాంట్రాక్టర్లు కమిషనర్ చాంబర్ నుంచి లేచి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ఎదుట ఉంచుతామని వారి నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ కృష్ణ తెలిపారు.

అందరి కృషితోనే వర్గీకరణ

ఆలూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ అందరి కృషితోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ, కత్తి రామాంజినేయులు అన్నారు. బుధవారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నాయకుల సమావేశం నిర్వహించారు.

ఆలయం నిర్మించాలని వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

ఆదోని టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): పట్టణ పొలిమేరలోని అమరావతి నగర్‌లో ఆలయాన్ని నిర్మించాలని కౌన్సిలర్ లలితమ్మ, కాలనీవాసులు ఎమ్మెల్యే పార్థసారథికి విన్నవించారు. కాలనీలో 400 మంది హిందువులు ఉన్నా మన్నారు. స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో సంప్రదించి ప్రభుత్వ స్థలం కేటాయించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపేంద్ర, నాగరాజు గౌడ్, దేశాయ్ చంద్రన్న, వెల్లాల మధుసూదన్ పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కరువు


మద్దికెరలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

- టార్పాలిన్లు, తాగునీరు ఇవ్వని అధికారులు
- ఎండలకు అల్లాడుతున్న ఉపాధి కూలీలు

మద్దికెర, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో 11 గ్రామాలుండగా, 11,500 జాబ్‌కార్డులు ఉన్నాయి. ప్రతి రోజూ 6వేల నుంచి 8వేల మంది వరకు కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్నారు. అయితే కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు పత్తాలేరని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండుతున్న ఎండలు

రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. దూర ప్రాంతాల్లో పనులు ఏర్పాటు చేయడంతో నిలువ నీడ లేకుండా పోయింది. ఎవరి తాగునీరు వారే తీసుకెళ్లాల్సి వస్తోంది. మెడికల్ కిట్లు, టార్పాలిన్లు లేవు. చేసిన పనులకు వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు ఇవ్వాల్సింది ఇవీ..

కూలీలకు తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి. కూలీలు సేద దీరేందుకు టార్పాలిన్లు ఏర్పాటు చేయాలి. ఎవరైనా అస్వస్థతకు గురైతే వారికి సమీప ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యసేవలు అందించాలి. అయితే అధికారులు ఈ సౌకర్యాలు ఏవీ కల్పించడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కూలీలకు సౌకర్యాలు కల్పించాలి



ఎండలు మండుతున్నాయి. పనులకు వెళ్లాలంటే భయపడుతున్నాం. పని ప్రదేశంలో నీడలేదు. టార్పాలిన్లు అందించాలి. అలాగే తాగునీరు, మెడికల్ కిట్లు ఇవ్వడం లేదు. అధికారులు స్పందించాలి. **- ఎల్లప్ప, కూలీ.**

ప్రభుత్వానికి నివేదిక పంపాం



ఉపాధి కూలీల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక పంపాం. ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే సౌకర్యాలు కల్పిస్తాం. **- నర్సిరెడ్డి, ఏపీవో**

మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

ఆదోని అగ్రికల్చర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ నిరుద్యోగ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని న్యాక్ ఇన్‌చార్జి బీజీ ఉలుగన్న బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్ట్స్ కళాశాల రహదారిలోని న్యాక్ కేంద్రంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. వివరాలకు 9908554147, 9397031486 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రేపు ఉద్యోగ మేళా

ఆదోని అగ్రికల్చర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఈనెల 28న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి ఆనంద్ కుమార్, న్యాక్ ఇన్‌చార్జి బీజే ఉలిగన్న తెలిపారు. అమరాజా గ్రూప్, అమిటీ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, పేటీఎం కంపెనీ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బిటెక్, ఎంబీఏ పూర్తి చేసి ఉండి, 18ఏళ్ల నుంచి 35 ఏళ్లలోపు నిరుద్యోగులు పాల్గొనాలని సూచించారు. వివరాలకు 9177413642, 9985496587 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న తేరుబజార్ వాసులు


ముస్లింలకు ఆహారాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే

పత్తికొండ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇప్పటికే గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. వేసవి దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడిరాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రీవెన్స్‌లో ఇచ్చిన వినతులు, ఫిర్యాదులను త్వరలో పరిష్కరిస్తామన్నారు. టీడీపీ నాయకులు రామానాయుడు, పురుషోత్తం చౌదరి, మనోహర్ చౌదరి, తిమ్మయ్య చౌదరి, కడవల సుధాకర్, వెంకటపతి ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

14మంది బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలో రూ.10,93,600 విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

మీటింగ్ కట్టను పునరుద్ధరించండి

పట్టణంలోని తేరుబజార్‌లో శిథిలావస్థకు చేరిన మీటింగ్ కట్టను పునరుద్ధరించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుకు వినతిపత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే సొంత నిధులతో బాగు చేయిస్తానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు

రంజాన్ ఉపవాసాల సందర్భంగా ఎమ్మెల్యే బుధవారం రాత్రి పట్టణంలోని షాదీఖానాలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఎమ్మెల్యే స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. షాదీఖానా ఛైర్మన్ వక్రుద్దీన్, మైనార్టీ నాయకులు మీరాహుసేన్ ఎమ్మెల్యేను సన్మానించారు

మహిళలకు పట్టుచీరల పంపిణీ


పట్టుచీరలు అందిస్తున్న మాజీ జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి

తుగ్గలి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి వేడుకలకు నూతన రథం చేయించిన దాతలు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, వరలక్ష్మి దంపతులు తుగ్గలిలోని ప్రతి ఆడపడుచుకు పసుపు కుంకుమ కింద పట్టుచీరలు అందిస్తున్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో మాజీ జడ్పీటీసీ సభ్యులు తుగ్గలి నాగేంద్ర సతీమణి వరలక్ష్మి ప్రతి ఇంటికి తిరిగి ఇంట్లోని ఆడపడుచులందరికీ పట్టుచీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏటా శ్రీరామనవమి వేడుకల్లో వందల సంఖ్యలో వివాహాలు చేయించేవారమన్నారు. అదే తరహాలో ఈ ఏడాది రూ.12 లక్షలతో నూతన రథం చేయించామన్నారు. భవిష్యత్తులో పేద ప్రజల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు చంద్ర, సుంకన్న, తదితరులు ఉన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మరణంపై విచారణ చేయాలి

ఆలూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవ బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై ప్రభుత్వం విచారణ చేయాలని అల్ ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కోటమలిగే ఆనంద్ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పాస్టర్ మరణంపై క్రైస్తవుల అనుమానాలను నివృత్తి చేయాల్సి బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవులు, పాస్టర్ల ఆందోళనతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారని నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, నిజానిజాలు వెల్లడించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆదోని టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకుడు డిమాండ్ చేశారు. బుధవారం మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ముందుగా సీఐటీయూ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వాహించారు. నాయకులు రాధాకృష్ణ, వీరన్న, లక్ష్మన్న మాట్లాడుతూ, కౌన్సిల్‌లో సభ్యులు పరస్పర దూషణలు, ఆరోపణలతో సమయం వృథా చేస్తూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం చొరవ చూపడం లేదని విమర్శించారు. పట్టణంలోని రహదారుల విస్తరణ చేపట్టి ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పన్న, గోపాల్, నాగరాజ్, వీరేష్, వెంకటేష్ అజీమ్ ఖాన్, కృష్ణమూర్తి, మల్లయ్య, రాజు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తగా ఉండాలి


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రాగిణి

మద్దికెర, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ప్రజలు వేసవిలో జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారి రాగిణి సూచించారు. బుధవారం హెల్త్ కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 10 గంటల్లోపే బయటి పనులు ముగించుకోవాల న్నారు. గర్భిణులకు ప్రతి బుధవారం పరీక్షలు చేస్తున్నామని, ప్రసవానికి వైద్యశాలకే రావాలని తెలిపారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

ఆదోని రూరల్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సీపీఎం కార్యవర్గ సభ్యుడు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ నాడు వైసీపీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ ప్రజలకు విద్యుత్ షాక్‌లు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 28వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కార్యాలయం వద్ద ఆందోళన చేయనున్నట్లు తెలిపారు.

పత్తికొండలో చోరీ

పత్తికొండ, మార్చి26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని షిర్డీసాయి పాఠశాల సమీపంలో మంగళవారం రాత్రి రెండు ఇళ్లలో చోరీ జరిగింది. లక్ష్మీదేవి అనే మహిళ ఇంటిలో వెండిపట్టీలు, పెద్దయ్య ఇంటిలో రూ 4వేలు నగదు చోరీ జరిగి నట్లు బాధితులు తెలిపారు. కాగా తాము ఊరు వెళ్తూ విలువైన వస్తువులను తమతో తీసుకెళ్లడంతో సొత్తును కాపాడుకున్నామ న్నారు. ఎస్ఐ జమీర్ చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. కర్నూలు క్లూస్‌టీం వేలిముద్రలను సేకరించింది. అయిదుగురు దొంగలు పాల్గొన్నట్లు సమీపంలో సీసీ పుటేజీలో గుర్తించారు.

30 మంది గైర్హాజరు

ఆదోని అగ్రికల్చర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో బుధవారం జరిగిన పదో తరగతి భౌతికశాస్త్ర పరీక్షకు 30 మంది గైర్హాజరైనట్లు ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ఫ్యాన్లు, వైద్య సౌకర్యం కల్పించామన్నారు.

రేపు వేలాలు

ఆస్పరి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సంత, బస్టాండు, చింతమాండ్లకు సంబం ధించిన వేలాలు ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి విజయ్ రాజ్ తెలిపారు. పాటదారులు డిపాజిట్టు చెల్లించి పాల్గొనాలని కోరారు.

30న కబడ్డీ పోటీలు

తుగ్గలి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): కడమకుంట్ల గ్రామంలో ఉగాది సందర్భంగా ఈ నెల 30వ తేదీన కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ కార్యదర్శి సుల్తాన్ తెలిపారు. ఆసక్తిగల వారు 9966065752, 6301595505 నంబర్లలో సంప్రదించాలన్నారు.

శాంతకు మద్దతు

ఆదోని టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ ఛైర్‌పర్సన్ శాంత దీక్ష బుధ వారానికి ఏడో రోజుకు చేరింది. మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాంభీమ్ నాయుడు మద్దతు తెలిపారు. శాంతనే ఛైర్ పర్సన్ గా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ముగిసిన వేలాలు

ఆలూరు మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మార్కెట్ల వేలాలు బుధవారం ముగిశాయి. డీఎల్పీవో వీరభద్రప్ప ఆధ్వర్యంలో వేలాలు నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పంచాయతీకి వేలం పాటల ద్వారా ఆదాయం పెరిగిందని ఈవో ప్రభాకర్ రావ్ తెలిపారు. సీఐ రవి శంకర్ హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్

ఆలూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని ఆ పార్టీ నాయకులు గిరి మల్లేష్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ని ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ పార్టీని రామారావు స్థాపించారన్నారు. ఆయన సాధనకు సీఎం చంద్రబాబుకృషి చేస్తున్నారన్నారు. ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ సారథ్యంలో వేడుకలు ఉంటాయన్నారు. డీసీ ఛైర్మన్ కిష్టప్ప, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ రాంనాథ్ యాదవ్, కన్వీనర్ అశోక్, రఘుప్రసాద్ రెడ్డి, అట్టెకల్ బాబు, నరసప్ప, సురేంద్ర, కొమ్ము రామాంజినేయులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరణ

పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి విన్నతులు స్వీకరించారు. వీటిని వీరభద్ర గౌడ్ పరిశీలించి పరిష్కారం కోసం అధికారులకు పంపుతారని తెలిపారు.

రైతుల ఆస్తుల జప్తు తగదు

- కాంగ్రెస్ ఇన్‌చార్జి లక్ష్మీ నారాయణ


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న లక్ష్మీనారాయణ

ఆలూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రుణాలు చెల్లించని రైతుల ఆస్తులను జప్తు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం కార్యాలయం వద్ద ఆందోళన చేసి, తహసీల్దార్ గోవింద్ సింగ్‌కు వినతిపత్రం అందించారు. పంటలు పండక కనీసం పెట్టుబడులు రాక రైతులు ఇబ్బంది పడుతుంటే సహకార బ్యాంక్ అధికారులు బెదరింపులకు పాల్పడుతూ, ట్రాక్టర్లను, మోటార్ సైకిల్, ఎ టీవీలను తీసుకెళ్ళడం సమంజసం కాదన్నారు. రైతులకు గడువు ఇవ్వాలే తప్ప ఇలా దౌర్జన్యం చేయడం భావ్యం కాదన్నారు.

సంచార చికిత్సా కేంద్రం తనిఖీ


వివరాలను పరిశీలిస్తున్న నోడల్ అధికారి రఘు

వెల్దుర్తి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో నిర్వహిస్తున్న సంచార చికిత్స కేంద్రాన్ని నోడల్ అధికారి రఘు బుధవారం పరిశీలించారు. గర్భిణులకు ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. మాతాశిశు సంరక్షణ కార్డుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు భువనతేజ, ఆరోగ్య అధికారి మౌనిక, కార్యకర్త బుచ్చమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం



రైతులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న మార్కెట్ అధికారులు

ఆలూరు, మార్చి 26 (ంధ్రజ్యోతి): వేసవిలో పశువుల సంతకు వచ్చే రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని మార్కెటింగ్ ఏడీ నారాయణ మూర్తి తెలిపారు. బుధవారం మార్కెట్ యార్డులో రైతులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఉదయం 10 గంటల్లోపే పశువుల క్రయవిక్రయాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యదర్శి సునీత, సూపర్వైజర్ పార్వతి, జేఎంఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు.

అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- పత్తికొండ అగ్నిమాపక అధికారి దినకర్‌బాబు



పత్తికొండ, మార్చి26 (ఆంధ్రజ్యోతి): అవగాహనతోనే అగ్నిప్రమాదాల నివారణ సాధ్యమని, ముందు జాగ్రత్తలు పాటించాలని పత్తికొండ అగ్నిమాపక అధికారి ఎ.దినకర్‌బాబు సూచించారు.

ప్రశ్న: మీ పరిధిలో ఎన్ని మండలాలు ఉన్నాయి. సిబ్బంది వివరాలు?

జవాబు: పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, ఆస్పరి, దేవనకొండ మండలాలు మా కేంద్రం పరిధిలో ఉన్నాయి. తగినంత సిబ్బంది అందుబాటులో ఉన్నారు.

ప్రశ్న: ఈ ఏడాది ఇప్పటివరకు ఎన్ని అగ్నిప్రమాదాలు జరిగాయి?

జవాబు: ఈ ఏడాది ఇప్పటివరకు 46 ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. గడ్డివాములు ఇతరత్ర చిన్నచిన్న ప్రమాదాలే. అలాగే 2 ఈత ప్రమాదాల గాలింపులో పాలుపంచుకున్నాం.

ప్రశ్న: ప్రమాదంలో మంటలను ఎలా ఎలా అదుపు చేస్తారు ?

జవాబు: అగ్ని ప్రమాదాలకు మొదటి కారణం మండే పదార్థం, రెండోది నిప్పు, మూడు గాలి. ఈ మూడింటిలో ఏదో ఒకదాన్ని నిర్వీర్యంచేస్తేనే మంటలను అదుపు చేయ గలం. గాలిని నివారిం చలేం కాబట్టి పదార్థాలు, నిప్పును అదుపు చేస్తూ ప్రమాద స్థాయిని తగ్గించేందుకు ప్రయత్నిస్తాం. ప్రణాళికా బద్ధంగా మంటలను అదుపుచేస్తాం. ఏది ఏమైనా ప్రమాద తీవ్రత పెరగకముందే మాకు సమాచారం అందితే [illegible] పరిష్కరించగలుగుతాం.

ప్రశ్న: అగ్నిమాపక నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా?

జవాబు: ఏటా అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నాం. పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు దృశ్యరూపకంగా వివరిస్తున్నాం. సాధారణ సమయాల్లో పాఠశాలల్లో అగ్నిప్రమాద నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న: ప్రమాదాల నివారణకు మీరిచ్చే సూచనలు? గ్యాస్ సిలిండర్ల వినియోగంపై మహిళలు, పురుషులు అవగాహన కలిగి ఉండాలి. ప్రమాద తీవ్రత పెరగకముందే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలి. ప్రమాదాన్ని నివారించేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను ఉపయోగించాలి. స్థానికులు బాధిత కుటుంబానికి సాయం అందించేంకు ప్రయత్నించాలి.

రమణీయం.. ప్రహ్లాదరాయల వెండి రథోత్సవం



వెండి రథాన్ని లాగుతున్న భక్తులు

మంత్రాలయం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు వెండి రథంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. బుధవారం ద్వాదశి శుభదినాన్ని పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో తెల్లవారు జాము నుంచే అర్చకులు బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణబోధ పూజ మందిరంలో ఉత్సవమూర్తికి పాదపూజ చేసి పల్లకిలో ఊరేగించారు. పీఠాధిపతి స్వహస్తాలచే మూలరాములు, జయరాములు, దిగ్విజయ రాములకు బంగారు నాణేలతో అభిషేకం చేశారు. అనంతరం వెండి రథంపై ప్రహ్లాదరాయలను అధిష్ఠించి ఊరేగించారు.

శ్రీమఠంలోని పాత వస్తువుల వేలం

మంత్రాలయం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠానికి చెందిన పనికిరాని పాత వస్తువులను బుధవారం వ్యాసతీర్థ మంచినీటి ప్రాజెక్టు మైదానంలో ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్లు వెంకటేశ్ జోషి ఆధ్వర్యంలో వేలం వేశారు. స్టీల్, ఇనుము, ప్లాస్టిక్, తేలికపాటి వస్తువులకు ధర ఖరారు చేసి కేజీల ప్రకారం ఆదోనికి చెందిన వీరేష్ నారాయణతో పాటు వ్యాపారులు రూ.10వేలు డిపాజిట్ కట్టి వేలాల్లో పాల్గొని సామాన్లను కైవసం చేసుకున్నారు. ఏఈ బద్రినాథ్, స్టోర్ ఇన్‌చార్జి రాఘవేంద్రరావు, ల్యాండ్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

పొలంలోని సరిహద్దుల రాళ్లు ధ్వంసం

మంత్రాలయం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఆదోని పట్టణం విక్టోరియా పేటకు చెందిన మధుసూదన్ అనే వ్యక్తి పొలంలోకి మంత్రాలయం మండలంలోని చెట్నహల్లి గ్రామానికి చెందిన వడ్ల పార్వతమ్మ మరో ఐదుగురు వ్యక్తులు అదే గ్రామానికి చెందిన సర్వే నెంబరు 29-సీలోని 1.90 ఎకరాల పొలంలోకి ట్రాక్టర్‌తో సరిహద్దు రాళ్లు ధ్వంసం చేసినట్లు మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ తెలిపారు. ఆదోనికి చెందిన మధుసూదన్ అనే వ్యక్తి ఎమ్మిగనూరుకు చెందిన కాశీంవలి దగ్గర 2010లో భూమి కొనుగోలు చేసి ఎమ్మిగనూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తన పేరున రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే ఈ నెల 21న వడ్ల పార్వతమ్మ మరో ఐదుగురితో ట్రాక్టర్‌తో వెళ్లి అక్రమంగా పొలంలోకి ప్రవేశించి సరిహద్దు రాళ్లను ధ్వంసం చేయడమే కాకుండా పొలాన్ని దున్నేశారు. విషయం తెలుసుకున్న మధుసూదన్ బుధవారం మంత్రాలయం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పంచాయతీకి పెరిగిన ఆదాయం

మంత్రాలయం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మేజర్ గ్రామ పంచాయతీకి దినసరి, వారాంతపు మార్కెట్ వేలంలో ఆదాయం పెరిగింది. బుధవారం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైస్ సర్పంచ్ హోటల్ పరమేష్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి బీవీ నాగరాజు, ఈవోఆర్‌డీ ప్రభావతిదేవి ఆధ్వర్యంలో వేలం వేశారు. దినసరి మార్కెట్ రూ.1.20 లక్షలకు సాల్మన్, వారపు సంత మార్కెట్ రూ.65,500లకు నరసయ్య దక్కించుకున్నారు. గత ఏడాది కంటే ఈఏడాది రూ.43,500 అధికంగా పంచాయతీకి ఆదాయం చేకూరినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామకార్యదర్శి కామాదేవి, వార్డు సభ్యులు రామాంజినేయులు, వీరారెడ్డి, వీరేష్, శివ, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

ధార్మిక పర్యటనకు పీఠాధిపతి

మంత్రాలయం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు ధార్మిక పర్యటనకు బుధవారం వెళ్లారు. తన శిష్యబృందంతో కలసి కర్ణాటకలోని కొప్లా అనే పట్టణానికి బయలుదేరి వెళ్లారు. రెండురోజుల పాటు కొప్లాలో పూజలుచేసి అక్కడి భక్తులను ఆశీర్వాదించనున్నారు. ధార్మిక పర్యటన ముగించుకొని ఈనెల 28న శుక్రవారం మంత్రాలయానికి చేరుకుంటారని ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ వెంకటేష్ జోషి తెలిపారు.

కార్మిక హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టి కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, తిమ్మ గురుడు, విజయేంద్ర, సుంకన్న, శివకృష్ణలు పాల్గొన్నారు.

శుద్ధజలంతోనే ఆరోగ్యం

గోనెగండ్ల, మార్చి 26(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛమైన నీరు తాగడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటామని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల అల్బియాస్ ఫౌండేషన్ ఇన్‌చార్జి శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కున్నూరు గ్రామంలో అల్బియాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీటి శుద్ధ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ పురుషోత్తం, సర్పంచ్ కృష్ణవేణి, ఎంపీటీసీ మద్దయ్య, రేణుక పాల్గొన్నారు.

రేపు సోషల్ ఆడిట్

నందవరం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పుల్లయ్య బుధవారం తెలిపారు. గత ఏడాది 1-4-2023 నుంచి 31-3-24 వరకు సంబంధించిన సోషల్ ఆడిట్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పేదలకు స్థలం కేటాయించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు ఆనంద్ బాబు



ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

గోనెగండ్ల, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతి పేదకు మూడు సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కరుణాకర్, ఖాజా, నరసింహులు, అజీజ్‌మియ్య, రాజు, నబిరసూల్, మునెప్ప, బతకన్న, దేవదాసు, లింగన్న పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని చేనేత సహకార సంఘం

● ప్రతి ఏటా తగ్గుతున్న ఉత్పత్తులు, విక్రయాలు
● ఆందోళనలో సభ్యులు
● నేడు చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం

ఎమ్మిగనూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘం పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా అభివృద్ధికి నోచుకోవడంలేదు. ఏడాదికేడాదికి అటు ఉత్పత్తులు తగ్గుతుండడంతో పాటు అమ్మకాలు సైతం పడిపోతున్నాయి. దీంతో సంఘం సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సహకార సంఘంలో ఒకప్పుడు మూడు వేల మంది సభ్యులు ఉండగా నేడు ఆ సంఖ్య కాస్త 610కి పడిపోయింది. ఇందులో ఏ క్లాస్ సభ్యులు 422, బి క్లాస్ సభ్యులు 41 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో దాదాపు 147 మంది సభ్యులు మృతి చెందారు. ప్రధానంగా పాలక ప్రభుత్వాలు ఎప్పుడో అరకొరగా నిధులు మంజూరు చేస్తున్నాయే తప్ప పూర్తిస్థాయిలో సొసైటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి చెందడంలేదనే విమర్శలు ఉన్నాయి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చేనేత కార్మికులకు అవసరమైన అధునాతన పనిముట్లు, యంత్రాలు, కొత్తకొత్త డిజైన్లపై శిక్షణ వంటివి లేకపోవడంతో కార్మికులు సైతం సొసైటి మగ్గాల వైపు మొగ్గు చూపడంలేదు.

తగ్గుతున్న ఉత్పత్తులు, అమ్మకాలు: ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘంలో ఏడాదికేడాదికి అటు ఉత్పుత్తులు, ఇటు అమ్మకాలు తగ్గుతుండడం ఆందోళనకు గురిచేస్తుంది. 2023-24లో రూ.1,53,13,103.22 విలువ చేసే ఉత్పత్తులు కాగా 2024-25లో రూ.1,27,96,580.40 లు ఉత్పత్తులకు తగ్గింది. దీంతో దాదాపు రూ.26లక్షల ఉత్పత్తులు తగ్గినట్లు అయింది. అలాగే 2023-24లో అమ్మకాలు రూ.2,61,05,373 మేర కాగా, 2024-25లో రూ.2,50,96,105లు అమ్మకాలు జరిగాయి. దీంతో ఇక్కడ కూడా దాదాపు రూ.10లక్షల అమ్మకాలు తగ్గినట్లు అయ్యింది. ఈ పరిణామాలు సభ్యులను ఆందోళనకు గురిచేస్తుంది. అటు ఉత్పత్తులు, ఇటు అమ్మకాలు పెరిగేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


వైడబ్ల్యూసీఎస్ ప్రధాన కార్యాలయం

నేడు సంఘం సర్వసభ్య సమావేశం: పట్టణంలోని చేనేత సహకార సంఘం ప్రధాన కార్యాలయంలో ఏడీహెచ్, సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి నాగరాజరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గతంలో ఆదాయ వ్యయాలతో పాటు 2025-26 అంచనా బడ్జెట్‌పైన చర్చించనున్నారు. అలాగే గతంలో సభ్యులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై చర్చించనున్నారు. అలాగే చేనేత సహకార సంఘంలో ఉత్పత్తి పెంచుకునేందుకు మగ్గంనేసేందుకు అనుభవం ఉన్న వారిని బీ క్లాస్ మెంబర్లుగా చేర్చుకొని వారికి నూలు ఇచ్చే విషయంపై చర్చలు చేయనున్నారు. అలాగే 2022-23, 2023-24 ఆడిట్ రిపోర్ట్‌పై కూడా చర్చించి ఆమోదించనున్నారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి: సీపీఎం

కౌతాళం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మండలంలో తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కన్వీనర్ ఈరన్న, సీనియర్ నాయకుడు మల్లయ్య అన్నారు. స్థానిక సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో కౌతాళంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో తాగునీరు వారానికి ఒకసారి సరఫరా చేస్తున్నారని, అలాకాకుండా ఎస్ఎస్ ట్యాంకు వద్ద ప్రత్యేక మోటారు అమర్చి కనీసం రెండు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేయాలని కోరారు. హల్విలో ఉన్న ఎస్ఏపీ ట్యాంకు నుంచి నీటి సరఫరా చేయకపోవడంతో చాలాగ్రామాల్లో తాగునీటి సమస్య ఉందన్నారు. అలాగే బదినేహాల్, తోవి గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఉందన్నారు. మండలంలో వలసలను నివారించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయం సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రామలింగ, హనుమంతు, వీరేష్, వెంకటేష్, వన్నూరప్ప ఉన్నారు.



వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి


ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న కాలనీ వాసులు, సీపీఎం నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఇందిరానగర్ కాలనీలోని తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కాలనీలో సీపీఎం పట్టణ కార్యదర్శి రాముడు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరానగర్‌లోని ప్రజలకు తాగునీరు సౌకర్యం కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. అర్ధరాత్రి దాటాక తాగునీరు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మునిసిపల్ అధికారులు తక్షణమే కాలనీవాసులకు తాగునీరు సౌకర్యం కల్పించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా వేదిక

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి


అర్జీలను స్వీకరిస్తున్న రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర చరిత్రలోనే మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మాధవరం తన నివాసంలో ఈ-పాలన కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. మారు మూల గ్రామాల నుంచి అధికారులకు అర్జీలు ఇచ్చి ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవ సరం లేదన్నారు. 7 నుంచి 8 రోజుల్లోపే అర్జీలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి, రామకృష్ణారెడ్డి, బసలదొడ్డి ఈరన్న, కంబరి నరసింహులు, ఉరుకుందు, మాలపల్లి లక్ష్మన్న పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న కర్నూలు డీఐజీ కల్యాణి

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని బుధవారం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ కల్యాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఎంత ఆదాయం వచ్చింది... ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం ఎంత మేరకు జరిగాయి.. ఎంత మేరకు పూర్తి చేశారో పరిశీలించామన్నారు. ప్రభుత్వ లక్ష్యం రూ. 32 కోట్లు కాగా, ఇప్పటి వరకు రూ.23 కోట్లు పూర్తి చేశామన్నారు. ఈ నెల లోపు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. కాగా, ఎమ్మిగనూరు పట్టణం కలుగొట్ల గ్రామ పరిధిలో ఉన్న ఇద్దరు రైతులు తమ పొలాలు అనుభవంలో ఉన్న కూడా డబుల్ రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫిర్యాదు చేయడంతో డీఐజీ పరిశీలించి డబుల్ రిజిస్ట్రేషన్ తొలగించాలని ఆదేశించారు.

అంబేడ్కర్ జయంతిని జయప్రదం చేయండి


కరపత్రాలను విడుదల చేస్తున్న జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

పెద్దకడబూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో ఏప్రిల్ 14న నిర్వహించనున్న అంబేడ్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య కోరారు. బుధవారం పెద్దకడబూరులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆదాము ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ కులాలు ఏకతాటిపై వచ్చి సభను జయప్రదం చేయాలన్నారు. సభలో సాంస్కృత, జానపద గేయాలు, రేలారే రేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో నాయకులు గర్జి హనుమంతప్ప, బుజ్జప్ప, ఆనంద్, రమేష్, రంగస్వామి, రాజేష్, సత్య మార్క్, శాంతన్న పాల్గొన్నారు.

డబుల్ లైన్ రోడ్డు వేయాలి


డీఈఈకి వినతి పత్రం ఇస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు నుంచి కమ్మలదిన్నె వరకు డబుల్ లైన్ రోడ్డు వేయాలని ఆర్‌పీవీఎఫ్, డీఎస్‌వైఏ విద్యార్థి సంఘాల నాయకులు ఖాజా, కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఆర్ అండ్ బీ డీఈఈ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు వేస్తామన్నారు. గత ప్రభుత్వం రూ. 22 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరు చేస్తే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాన్ని కుదిస్తూ కేవలం రూ. 6 కోట్లకు వెచ్చించి సింగిల్ లైన్ రోడ్డుకు ప్రతిపాదనలు చేయడం దారుణమన్నారు. ఈ మార్గంలో ఎమ్మిగనూరుకు రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రతిపాదనలు మార్చి డబుల్ లైన్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.

తాగునీటి శాశ్వత పరిష్కారం కోసం కృషి

● మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ దయాసాగర్
● యూఐడీఎఫ్ ద్వారా రూ.182కోట్లతో పనులు పూర్తి

ఎమ్మిగనూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కృషి చేస్తున్నారని, యూఐడీఎఫ్ ద్వారా రూ.182కోట్లు మంజూరు చేయించి రాబోయే 50ఏళ్ల వరకు సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ దయాసాగర్ తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్మన్ డాక్టర్ రఘు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. అంజెండాలో ప్రవేశపెట్టిన 43అంశాలను సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ దయాసాగర్ మాట్లాడుతూ గతంలో ఏఐబీ స్కీం కింద రూ.146 కోట్లతో జీడీపీ నుంచి ఎమ్మిగనూరు పట్టణానికి పైపులైన్ ఏర్పాటు, ఓహెచ్‌ఆర్ ట్యాంకుల నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో పథకం మధ్యలోనే నిలిచిపోయిందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని యూఐడీఎఫ్ స్కీం ద్వారా రూ.182 కోట్లు నిధులు మంజూరు చేయించారన్నారు. అంతేగాక పట్టణంలోని సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టామన్నారు. అనంతరం వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో తాము జీరో వడ్డీ రాయితీ ఇచ్చామన్నారు. కొంతమంది కౌన్సిల్ సభ్యులు కౌన్సిల్ సమావేశాలకు హాజరు కావడంలేదని ఇంటి దగ్గరకే రిజిస్ట్రార్లు తెప్పించుకొని సంతకాలు చేసి పంపుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. అనంతరం వైసీపీ సీనియర్ కౌన్సిలర్ కాశింబేగ్ మాట్లాడుతూ ఈద్గాకు నిధులు కేటాయించారని, వర్షపునీరు ఆగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు మాట్లాడుతూ కౌన్సిల్ ఎన్నికై నాలుగేళ్లు పూర్తయ్యిందని ఈ నాలుగేళ్ల కాలంలో తనకు సహకరించిన తోటి కౌన్సిలర్లు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దివ్యకళ, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, కౌన్సిలర్లు వాహిద్, ఇసాక్, అమాన్, బజారి, సుధాకర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ ఫ్లోర్ లీడర్ దయాసాగర్

బకాయిలు వెంటనే ఇవ్వాలి: డీటీఎఫ్

నందవరం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు సంబంధించిన వివిధ ఆర్థిక పరమైన బకాయిలు వెంటనే ఇవ్వాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కరెకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం నందవరంలో డీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సం ఘం మండల అధ్యక్షుడిగా మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా వెంకటాచలం, ఉపాధ్యక్షు లుగా పార్వతి, మాధవగౌడు, జయన్న, రాజేంద్ర, కుమార్, ముగ్గురు కార్యదర్శులను ఎన్నుకున్నారు కార్యక్రమంలో వెంకట్రాముడు, కాకే వెంకటేశప్పల పాల్గొన్నారు.

మూతపడిన హెల్త్ సెంటర్లు

వైద్యం అందక ప్రజల ఇబ్బందులు

మంత్రాలయం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెట్నహల్లి, రచ్చుమర్రి, ఎం.తండా గ్రామాల్లోని హెల్త్ సెంటర్లు మూతపడ్డాయి. బుధవారం ప్రజలకు అందాల్సిన వైద్యసేవలు అందడం లేదు. ఇందులో పని చేస్తున్న వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు హెల్త్ సెంటర్లలో సేవలందించాల్సి ఉండగా.. ఏ ఒక్కరూ లేకపోవడంతో మూతపడటం, రోగులు ఆసుపత్రికి వచ్చి వెనుదిరుగుతున్నారు. వీటి నిర్వహణ మండల వైద్యాధికారులు పర్యవేక్షించకపోవడంతోనే ఎప్పుడు పడితే అప్పుడు రావడం, వెళ్తున్నారని, సక్రమంగా వైద్యసేవలు అందించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వైద్యాధికారులు స్పందించి హెల్త్ సెంటర్‌లలో సిబ్బంది ఉండి రోగులకు, గ్రామస్థులకు వైద్యసేవలు అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

● **విచారణ చేయిస్తాం**

చెట్నహల్లి, రచ్చుమర్రిలో మూతపడిన హెల్త్ సెంటర్లలో పని చేస్తున్న సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారో లేదో విచారణ చేయించి చర్యలు తీసుకుంటాం. ప్రతిరోజు పని వేళల్లో హెల్త్ సెంటర్లు తెరిచి ఉంచాలని, అందులో ఆశా వర్కర్లు గానీ, ఎంపీహెచ్‌ఈవోలుగానీ సిబ్బంది కూడా అందుబాటులో ఉండాలన్నారు. లేనిపక్షంలో వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం.

- గోవిందమ్మ, మండల వైద్యాధికారి, మంత్రాలయం


చెట్నహల్లిలో మూతపడిన హెల్త్ సెంటర్

రాజకీయ గ్రహణం

● భవనాలు పూర్తయినా ప్రారంభించేందుకు ముందుకు రాని అధికారులు
● ఇబ్బందులు పడుతున్న సచివాలయ ఉద్యోగులు

మంత్రాలయం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలో చెట్నహల్లి, రచ్చుమర్రి గ్రామాల్లో గత ప్రభుత్వం మంజూరు చేసిన రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాలను ప్రారంభించేందుకు రాజకీయ గ్రహణం పట్టింది. దాదాపు మూడు నెలల కిత్రం నిర్మాణ పనులు పూర్తయినా ఎవరితో ప్రారంభించాలన్నదే అసలైన సమస్యగా అధికారులు తలలు పట్టుకుంటున్నారు. దీంతో సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యాలయంలో ఇరుకుగా ఉన్న గదిలోనే ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రారంభించే భవనాలకు ప్రభుత్వం మారినా జగన్ మోహన్ రెడ్డి బొమ్మతో కూడిన నవరత్నాల బోర్డుతోనే ఇప్పటికీ దర్శనం ఇస్తున్నాయి. రాష్ట్రంలో సచివాలయ భవనాలకు జగన్ బొమ్మతో కూడిన లోగోను తొలగించాలని అధికారులకు ఆదేశాలు వచ్చినా ఇక్కడి అధికారులు తొలగించడం లేదు. ప్రోటోకాల్ ప్రకారం మంత్రాలయం ఎమ్మెల్యే సచివాలయ నూతన భవనాలు ప్రారంభిం చాల్సి ఉంది. అయితే ఇక్కడ టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న రాఘవేంద్రరెడ్డితో ప్రారంభించాలని అధికారులపై ఒత్తిడి ఉంది. ఈ ఇద్దరి నాయకుల మధ్య అధికారులకు తలనొప్పిగా మారి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారులతోనే ప్రారంభించాలని ఆదేశాలు వచ్చాయని పంచాయతీరాజ్ ఏఈ మల్లయ్య తెలిపారు. ఉగాది పండుగ అనంతరం రెండు గ్రామ సచివాలయాలను అధికారులతోనే ప్రారంభిస్తామని తెలిపా రు.


రచ్చుమరిలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సచివాలయ భవనం

త్వరలో ప్రారంభిస్తాం

అధికారులతో మాట్లాడి త్వరలో రెండు గ్రామాల్లో సచివాలయ భవనాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి సూచనలు, సలహాల మేరకు ప్రోటోకాల్ ప్రకారమే భవనాలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.

- ఎంపీడీవో రాధమ్మ